(b) if so, whether the State Government will prevail upon the Railway authorities to improve transport facilities; and

(c) the steps so far taken by the Government in this regard?

A—

(a) 67 Parcel vans were made available for lime loading at Gudur to enable the trade to export lime to Delhi and Howrah. Details are as under.

	Gudur-Delhi	Gudur-Howrah
December 1980	7	1
January 1981	24	2
February 1981	31	2

Regarding loading at Rajahmundry efforts are being made to meet the demands as and when they are received.

(b) and (c) The Government are seized of the matter and addressed the consecutive Union Ministers for Railways, Sri Madhu Dandavate on 30.3 1979, Sri Tripathi on 22 1 1980 and Sri Panday on 8.12 1980 for arranging adequate Parcel Vans on a permenent basis.

Answers to Short Notice Questions

(Placed on the Table)

Production of inferior quality of Cement by Cement Factory, Visakhapatnam

212—A

S.N.Q. No. 8033—V Sarvasri N. S. N. Reddy, and M, Venkaiah Naidu :—Will the Minister for Major Industries be pleased to state

(a) whether it is a fact that the cement factory at Visakhapatnam is producing inferior quality which is not suitable for slab work;

(b) if so, whether the Department will take necessary action to instruct the factory to manufacture good quality,

(c) whether it is also a fact that water of Megadripeta reservoir is being polluted on account of this factory,

(d) if so, the action proposed to be taken to avoid water pollution?

A—

(a) There have been complaints about the inferior quality of the cement produced by the Cement factory at Visakhapatnam. The complaints have not however been established.

(b) Does not arise.

(c) No, sir,

(d) Does not arise.

Death of Mother and Son in Bantumilli Taluq due to Harassment of Revenu Officials

212—B

S.N.Q. No. 8030—D. Sarvasri V Ranga Rao, M. Venkaiah Naidu, S. Jaipal Reddy, K. Sa yanarayan, N. Raghava Reddy and M. Omkar :—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that one Mohd. Anwar and his mother died on 12—2—1981 in Bantumilli Taluk, Krishna District on account of the harassment of the Revenue officials; and

(b) if so, any enquiry has been conducted?

A—

(a) Sri Mohd. Anwar Haq S/o Sri Abdul Jaleel died due to electrocution on 12-2-1981.

His mother Smt. Hafeezunnisa aged 70 years died a natural death due to Jaundice on 21-2-1981 It is not true to say that Sri Mohd. Anwar Haq and his mother died on account of the harassment of the Revenue officials

(b) On receipt of a report from the Village Magistrate, a case in Cr. No.1 2/81 under Sec. 174 Cr.P.C. was registered in Bantumilli Police Station. The case is under investigation,

Murder of Five Harijans at Isakapalli Village.

212-C

S.N.Q. No.8030-M Sarvasri N.Gangapadi Rao, Md.Ibrahim Khan and M. Adiah:—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that five Harijans were murdered at Isakapalli, Kovur Taluk, Nellore District on 23-5-1980;

(b) if so, whether any charge sheet has been filed against the accused; and

(c) whether all the accused have been arrested and if not, the reasons therefor?

A.—

(a) Yes, Sir.

(b) Charge sheet was filed in the Court of Judicial First Class Magistrate, Kovur, against 67 accused on 28-8-1980.

(c) All the accused were arrested except one, Sri Beeda Dharmaiah. A special police party has been formed to apprehend Sri Dharmaiah.

Statements of the Ministers on Calling Attention Matters

re: (1) : Entrusting work of Pamarru Tank without Calling for Tenders

(Notice given by Smt. M. Swarajyam, Sri K. Sathyanarayana and Sri M. Omkar)

Statement of the Minister for Minor Irrigation

There is no work with the name "New Tank at Pamarru in Prakasam District worth about Rs. 50 00 lakhs". But there is Pamarru old tank in Kanigiri taluk, Prakasam District which is an old Ex-Jamindari tank, constructed long back and takenover by Government. It has an ayacut of 380 acres wet. The tank is breaching almost every year and there are numerous representations for the last 3 to 4 years to take up special repairs to this tank bund.

2. Therefore, special repairs to Pamarru old tank are proposed under Drought Prone Areas Programme at a cost of Rs. 3.00 lakhs. The Executive Engineer, Ongole, has called for tenders giving more than 15 days time for all works including Special repairs to Pamarru old tank totally costing about Rs. 55.55 lakhs so that as many local contractors as possible are attracted, eventhough Government accorded permission to call for short tenders with notice of 7 to 10 days in respect of Drought works. Copies of tender notices have been sent to all Officers and to the Contractors whose address are available in the Division Office to invite maximum attention.

3. The date of receipt of tenders is postponed from 11-3-1981 to 17-3-1981 in respect of this work and again extended to 24-3-1981 This work has not so far been entrusted to any contractor. Thus there is no truth in the allegation.

re : (2) Scarcity of drinking water in Visakhaptnam.

Notice given by SarvasriN.S.N.Reddy, M.Venkaih Naidu and K. Govind Rao.

Statment of the Minister for Municipal Administration

The Visakhapatnam Municipal Corporation draws water from Tadipudi, Gosthani, Mudasarlova and Mehadrigadda Reservoirs to the extent of 152.20 lakh gallons per day in normal periods as mentioned below :

Tadipudi	:	100.00 lakh gallons.
Gosthani	:	40.00 lakh gallons.
Mudaarlova	:	4.20 lakh gallons.
M.S.R. Scheme	:	8.00 lakh gallons.

re: (3) Entrusting works for constructing groynes at Eturunagaram to nominated contractors.

Out of this roughly 50% is supplied to the industries and the remaining is for domestic consumption. This year, the yield has gone down to 140 lakh gallons a day.

The level in Mudasarlova source gets reduced every summer. The water level in Gosthani has gone down to nearly 9 f. below bed level and the yield is 1.5 lakh gallons a day only as against the normal yield of 40 lackh gallons a day. This short fall is made up partly by drawing 18 lakh gallons a day from Gambhiramgedda. This will last till the middl of April Thereafter, it is proposed to let out water from Tadipudi Reservoir to Gosthani river bed to rechaige the gallery in Gosthani bed which will yield 10 to 15 lakh gallons. For this purpose, the work of laying cross bunds across Gosthani river is being taken up by the Visakhapatnam Municipal Corporation, However, drawal of 100 lakh gallons from Tadipudi Reservior will continue

In addition, there are 67 open wells in various locations of the city. This year, 20 more open wells and 43 bore wells of4 1/2" Dia and 30 6" Dia will be added, which will yield 3.60,000 gallons per day. The work on 9 open wells has been completed and the work on the remaing wells is in progress. Out of 43 bore wells, 20 have been completed and the remaning will be completed by the end of this month. The Corporation has undertaken extension of distribution lines in some of the unserved areas, The Corporation has also acquired to more water tankers in addition to two already existing.It is also proposed to acquire two more tankers to serve the needy areas. The augmentation scheme to yield 10 lakh gallons of water a day from three infiltration wells at Majjivalasa is nearing completion and it is likely to be commissioned by the middle of April. This will improve the water supply position further.

re:(3)Entrusting work for construction of groynes at Eturunagaram to nominated contractors.

(Notice given by Sarvasri C. Janga Reddy and N.S.N.Reddy)

Statement of the Minister for Minor Irrigation.

As per G.O.Ms. No. 1007, dated 5-11-1976 for calling of Tenders for works costing less than Rs. 5.00 lakhs, 3 weeks notice is required. For works costing less than rupees one lakh, a fortnight' notice is required as per para 154 of D.Code. This Proceedure prescribed has been followed in respect of all the works. The tender

Re. (3) Entrusting works for constructing groynes at Eturunagaram to nominated contractors

notices in respect of the works in question have been passed on the notice board of the Office and copies sent to other local offices for similar action

The work of Dharama Sagar Tank is a deposit contribution work taken up in the month of October 1980 from the funds made available by the Public Health department and it is nearing competion. Similarly the work of restoring Ganesh Kunta, Konapoor Village, Narsampet Taluk is a Minor Irrigation work taken up under Tribal works subplan. The work of approach road to Lakanvaram lake pertains to Medium Irrigation Project The remaining works are taken up under flood protection works

It may thus be seen that as the value of works is less than Rs. 5.00 lakhs, tenders for the same have been called for by the Superintending Engineer, by giving 3 weeks notice. For works costing less than Rs. 1.00 lakh, tenders have been called for by the Executive Engineer, giving a fornight's notice.

The Tender Notice generated adequate competition and response and the lowest tenders are settled after negotiations. Tender documents have been issued to all those who have applied for the same and came forward to receive them. The tender notice issued is common for all Contractors and hence the question of furnishing wrong date to some conrtactors does not arise. Similarly tender documents have not been refused to any one who has applied for them. The allegation that the tenderers have been refused documents is baseless. No complaint has been lodged regarding such refusal. It is also not brought to the notice of either Superintending Engineer or other authorities by any Contractor or local representative so far about the above alleged irregularities. The last date for receipt of tender of Eturunagaram work in question is 7th March and not 9th March 1981 as alleged. While Dharmasagar work was taken up for execution during 10/80 tenders in respect of other works have been received on the dates noted below against each and subsequently let out:

1) Road works of Lakhawaram Project.	31-1-1981.
2) Ganesh Konta, Narsampet-	28-2-1911.
3) Flood works Bhadrachalam.	7-3-1981.
4) Flood works of Etunnagaram.	7-3-1981.

It is not correct to say that works are let out at 20 to 25 excess on estimated cost. The allegation is baseless.

In fact the tenders for works at excess have been negotiated and rates reduced All the formalities required in regard to conducting negotiation relevant to cases of excess percentage have been complied with.

Thus it is to be stated that there in no irregularity in settlement of the above tenders as contended in the call attention motion

re: (4) Non allottment of houses constructed for workers around Renigunta and Gajulaman idyam in Chittoor Dist.

(Notice given by Sri A. Eswara Reddy)

The Andhra Pradesh Indu trial Infrastructure Corporation Limited began the construction of Industrial Housing complex at Gujulaman lyam and at Tirupati in Chittoor District in the year 1977 with the assistance of Housing and Urban Development Corporation. Construction of 100 houses at Gajulamandyam and 48 houses at Renigunta has been completed now which includes 72 houses for Economically Weaker sections

Allotment of houses have not been made pending completion of houses. The Corporation is expected to complete allotment to the 23 applicants at Gajulamandyam within a fortnight. Applications are again being called for the remaining houses, The houses at Tirupati are being allotted to the South Central Railways for the staff of the Carriage Repair Shop.

The construction of Commercial Complex at Tirupati was taken up by the Corporation during the year 1975 and it was completed in November, 1977 10 rooms and 2 halls at the above complex have been alloted during the year 1979 to A P State Electricity Board Surveyand Land Records Department and A.P. State Trading Corporation besides Ms Economic Roofings Private Limited for want of applications from the public. Applicatien for allotment of 3 rooms is pending for completion of procedural farmalities.

PAPERS LAID ON THE TABLE.

SRI N. JANARDHANA REDDY, Minister for Revenue:—I lay on the Table a copy of the Andhra Pradesh (Andhra Area) Tenancy Rules, 1980 issued in G.O. Ms NO.2792, Revenue, dated 27-6- 980 and published in the Rules Supplement to Part–II Extra ordinary issue NO 20 dated 27-6-1980 of the Andhra Pradesh Gazette as required under sub–section (3) of section 19 of the Andhra Pradesh (Andhra Area) Tenancy Act, 1956.

SRI N. CHANDRA BABU NAIDU:-Minister for Archaeology and Cinematography:—I lay on the Table a copy of the 5th Annual Report on the working of the Andhra Pradesh State Film Development Corporation Limited, Hyderabad for the year 1979-80, in compliance with the provisions of section 619—A(3) of the Indian Companies Act, 1956.

MR. SPEAKER:—Papers laid on the Table.

Annual Financial Statement (Budget) for 1981—82
Demand for Grant–Education

Sri B. Venkatram Reddy (Minister for Education) ;— Sir, I move: "That the Government be granted a sum not exceeding Rs. 266, 11, 42, 000 under demand No. XX—Education".

Mr. Speaker :— Motion moved.

Sri Ch. Rajeshwara Rao : —Sir, I move :

To reduce the allotment of Rs. 266,11,42,000/- for Education by Rs. 100/-

For failure to protect the interest of the teachers in the Bethel High School, Anakapalli, Visakhapatnam who are served with termination notices.

To reduce the allotment of Rs. 266,11,42,000/- for Education by Rs. 100/-

For failure to award Scholarships for 1980-81 to students of Hindi Teachers Training College, Anakapalli, Visakhapatnam district except for two students unlike Vijayawada and Tenali where a large number were awarded scholarships.

Sri M. Omkar :—Sir I move.

To reduce the allotment of Rs. 266,11,42,000/- for Education by Rs. 100/

Comprehensive Education Bill has not been brought. Private institutions have not been taken over; Direct and regular payment to the teachers has not been made Adequate teaching staff as per pupil teacher ratio has not been recruited Free education to all is not being imparted. Text books are not being supplied in time. Examinations have become bungling. Students problems have not been solved.

Sri B. Narayana Swamy:— Sir, I move :

To reduce the allotment of Rs. 266,11,42,000/– for Educatio by Rs. 100/-

For failing in the implementation of Article 45 of the Constitution of India in spirit and in practice.

To reduce the allotment of Rs. 266,11,42,000/–for Education by Rs. 100/-

Failure in providing adequate teacher training facility (Education) in the State.

To reduce the allotment of Rs. 266,11,42,000/- for Education by Rs. 100/-

For failing in paying the salary etc of teachers directly to them in aided institutions.

To reduce the allotment of Rs. 266,11,42,000/— for Edueation by Rs. 100/-

For failing to control the spurt in authorised and unauthorised donations received by management of educational institutions in the State

Sri N. Raghava Reddy :—Sir, I move:

To reduce the allotment of Rs 266,11,42,000/- for Education by Rs 100/-

ప్రయివేటు పాఠశాలలు సమితి, జిల్లాపరిషత్ పాఠశాలలోని, ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు అందివ్వక చూస్తామనుకుంటున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 266,11,42,000/- for Education by Rs. 100/-

ప్రభుత్వం నిర్ణయించిన రేటురేటు ప్రకారం ఉపాధ్యాయులను నియమించకుండా కనీసం క్లెర్కు టీచర్ వేతనాలు ఇవ్వకుండా విద్యాలయాలు నడుపుచున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs 266,11,42,000/- for Education by Rs. 100/-

సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకుండా విద్యార్థులను ఇబ్బందులపాలు చేసి వేలు అనవసరంగా చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా—

Sri Ch. Vittal Reddy :- Sir, I move:

To reduce the allotment of Rs. 266,11,42,000/— for Education by Rs 100/-

మెదక్ జిల్లా సర్వాపురం సమితిలోవున్న పాఠశాలలు, భవనములు లేక విద్యార్థులు చదువుకు విఘ్నములు కలుచున్నవి. పాఠశాలల భవనముల అధిక డబ్బులు కేటాయించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 266,11,42,000/— for Education by Rs. 100/-

మెదక్ జిల్లా సర్వాపురం తాలుకాలో 'హతినూర' మరియు కానుకుంటలో పాఠశాలా భవనములు లేక విద్యార్థులు వసతి లేక [illegible]

తిబ్బందులకు గురి కావలసివేకాక విద్యార్థుల చదువు విషయము కల్లుచున్నది. ఇంత రకు భవన నిర్మాణములకు డబ్బులు ఎందు సంబంధించి సవరణగా —

Sri C. Janga Reddy:—Sir, I move ;

To reduce the allotment of Rs. 266, 142,000 for Education by Rs. 100/-

హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలో [illegible] లను ఇవ్వనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 266,11,42,000 for Education by Rs. 100

ఎస్. ఎస్. సి. బోర్డులో ఎస్ [illegible] సరిపోకపోయినందుకు తిరిగి డూప్లికేట్ సర్టిఫికేట్ ఇవ్వడానికి ఒక్కొక్కరికి మెజిస్ట్రేట్ అఫిడవిట్ ఉన్న రాష్ట్ర, పోలీస్ యస్. ఐ. దగ్గరకు పంపుతూ [illegible] పెట్టించడం ఆర్థరహితమైంది అందులకు నిరసన —

To reduce the allotement of Rs. 266,11,42,000 for Education by Rs. 100/-

కేంద్రప్రభుత్వం హిందీపండితుల కొరకు 50% సబ్సిడి యిచ్చినా హైస్కూల్లో ఇంతవరకు వారి పోస్టులను భర్తీ చేయకుండా డబ్బు లాలోచికి డిపార్టుమెంటువారు నిర్లక్ష్యం చేయుటకు నిరసనగా—

Sri D. Chinna Mallaiah :— Sir, I move:

To reduce the allotment of Rs. 266,11,42,000 for Education by Rs. 100/

హుస్నాబాద్ తాలూకా సెంటర్లోగత 4 సవత్సరాల కరువు వాతపడినా 8 సి. లు లంబాడీలు, ఎక్కువగా వున్న, 17 హైస్కూల్లువున్న ఇటువంటి పరిస్థితులలో గత 8 సంవత్సరాలుగా స్థానిక ఎం.ఎల్.ఎ.గా నాకోరిక మన్నించి జూనియర్ కాలేజిని ఫ్రీగా మంజూరి యివ్వనందుకు నిరసనగా—

Mr. Speaker :— Cut motions moved ;

(The discussion on the Demand was opened by Sri B.T.L N. Choudary but nothing of what he said was heard as the members on the Opposition side kept on standing and making continuous interruptions)

Discussion On L A. Q , *6865 Continued

మిస్టర్ స్పీకర్ : — దయచేసి అందరూ కూర్చోండి ...

(శ్రీ) పి. సుందరయ్య:— అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం, నేను యీ రోజు ఒక గంట ఆలస్యంగా వచ్చాను. అంతవరకు ఉమావతి, నేను లేన ప్పుడు జరిగింది ఏమిటో ప్రతిపక్షంలోని సభ్యులు చెప్పారు, నేనిప్పుడు దాని మెరిట్‌లోకి పోవడం లేదు, ఏదో ఒక ఇస్యూ వచ్చింది, దానిపై కొంత చర్చ జరిగింది. కొంత చర్చ జరిగిన తరువాత, మీరు హౌస్‌ను ఎడ్జర్న్ చేశారు. ఏ కారణంచేత ఎడ్జర్న్ చేసింది నాకు అవసరం లేదు. అందులో తప్పు చేశారా, ఒప్పుచేశారా ? అనేది నాకు అనవసరం, అది అయిన తరువాత, చీఫ్ మినిస్టర్ గారు హౌస్‌లోకి వచ్చి, ఎందుకు ఎడ్జర్న్ చేశారు? అని అడగడం—ఇది హౌస్‌ను అగౌరవపరచడం, మీరు హౌస్‌ను ఎడ్జర్న్‌చేసి, పది గంటలకు సమావేశమవుతా మని ఎనౌన్స్ చేసిన తరవాత తిరిగి వారు ..

(ఇంటరప్షన్స్)

11-30 a. m. స్పీకర్ గారి అథారిటీని కొశ్చన్ చేశారు వారు ....

Sri T. Anjaiah :— I have never challenged. మీరు జైలుకు పోతాం అన్నారు కాబట్టి, మీరు ఎప్పుడు మాట్లాడినా జైలు, జైలు అని అంటున్నారు కాబట్టి నేను చెప్పవలసి వచ్చింది . ఎప్పుడు మాట్లాడినప్పటికి జైలుకు పోతాం, జైలుకు పోతాం అంటే అందుకే నేను ప్రవోక్ అయేది.

(శ్రీ) పి. సుందరయ్య : శాసన సభ సాంప్రదాయాలను బట్టి రూలింగు పార్టీ, ప్రతిపక్షం వారు పని చేసుకోవాలంటే మీవల్ల కాని మా వల్ల కాని తప్పులు జరిగినప్పటికి తప్పుల తప్పులుగా అంగీకరించి సభ్యసాంప్రదాయాలను పెట్టుకుంటేనే మనం కార్యక్రమం నడుపుకోగలుగుతాం. ఎందుకు చేసారనేది మాకు అక్కర లేదు. కడుపులో ఏ ఉద్దేశం ఉందో మేము తెలుసుకోవలసిన పని లేదు. స్పీకరు ఎడ్జర్న్ చేసిన తరువాత మీరు ఛాంబరులో ఆయనతో ఏమి చేప్పారో మాకు అవసరం లేదు. ఎందుకు ఎడ్జర్న్ చేసారని మీరు సదుద్దేశంతో అడిగినప్పటికి మీ తరపున 250 మందికి విశ్వాసం ఇవ్వాలి కనుక అందుకు వేరే పద్ధతి ఉన్నది. బి.ఏ.సి.ని పిలిచి నిర్ణయం చేయాలి తప్ప ఎందుకు ఎడ్జర్న్ చేసావని అడగడం న్యాయం కాదు. అటువంటి హక్కు మీకు ఉంది అనుకుంటే స్పీకర్ ఆలోచించి నేను ఇచ్చిన రూలింగు పొరపాటు, రివైజ్ చేసుకుంటాను అని చెప్ప వచ్చును. ఎడ్జర్న్ చేస్తూ ఆయన చెప్పింది ఏమిటి—ఏ దృష్టితో చూచినప్పటికి నా మీద విశ్వాసం లేనట్లు ఉన్నది. ఈ పరిస్థితులలో నేను ఏమి చేసుకోవాలో ఆలోచించుకోవాలి అని సభను ఎడ్జర్న్ చేసి వెళ్లారు. స్పీకరుకు సర్వాధి కారాలున్నాయి. ఈ విధంగా ముఖ్యమంత్రి మాట్లాడడం ఎటువంటి సాంప్రదాయం? సభా సాంప్రదాయమా, పార్లమెంటరీ సాంప్రదాయమా, అధ్యక్షుల వారిని గౌరవించడమా అనేది తేల్చుకోవాలి. అదేమీ లేకుండా అన్నీ మరచిపోయాం, ఏమీ జరుగలేదు, ఇక బ్రతికి ఉన్నట్లే అనుకోవద్దు అంటే

సాధ్యమయేది కాదు. వెనుక ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షాలు 26 మంది ఉంటే నాకేమి లెక్క అన్నది పొరపాటు అని హుందాగా ముఖ్యమంత్రి గారు విచారం వెలిబుచ్చారు. అదే విధంగా వారు కూడా విచారం వెలిబుచ్చినట్లయితే మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చును. నేనేమీ చేయలేదు, స్పీకరే పొరపాటు చేశారంటే —

శ్రీ టి. అంజయ్య — నేను అనలేదు.

శ్రీ పి. సుందరయ్య :— వారన్న దానికి ఎవరికి దాని రిగ్రెట్స్ కాని చెప్పి పోతే ఈ సభ గౌరవం లేదు, స్పీకరుకు గౌరవం లేదు, మేము సభలో పాల్గొనడం కూడా అనవసరం. అవసరమైతే మమ్మల్ని మెడపెట్టి గెంటి పోలీసుల లాకప్‌లో పెట్టవచ్చు. (Interruptions) We will fight out till we get an apology. If this issue is not amicably settled we have decided to boycott all Government functions; we want to boycott even the World Telugu Conference. We cannot take this insult to the Speaker, to the House, to the Constitution. This is our position. The Chief Minister can arrest us and put us in jail.

శ్రీ టి అంజయ్య — మీరు పోలీసులు, జైలు, అరెస్టులు అంటూంటారు వట్టాన్ని బ్లేక్ చేసి వయిలెన్స్ చేసేది ఉంటే నేనున్నా సీపున్నా పోలీసులు వస్తారు, వారు చేసేది చేస్తారు.

శ్రీ పి. సుందరయ్య :— మీ మీద గౌరవంతో చెప్పడం లేదు కాని రాజ్యాంగాన్ని ధిక్కరించినది మీరు, స్పీకరును అమర్యాద చేసి వారు మీరు.

శ్రీ టి. అంజయ్య :— స్పీకరును ఇన్‌సల్ట్ చేసే పద్ధతి మాది కాదు.

శ్రీ పి. సుందరయ్య :— మీ వెనుక 250 మందిని చూచిన తర్వాత మీకు స్పీకరు లెక్క లేదు. ప్రతిపక్షం లెక్క లేదు, రాజ్యాంగం లెక్క లేదు. అది మీ పద్ధతి. మీరు ఏమి చేయదలచుకున్నా రాజ్యాంగం ప్రకారం, శాసన సభా రూల్సు ప్రకారం చేయండి. లేనప్పుడు మీకు మానుంచి కోఆపరేషన్ రాదు. కన్‌ఫ్రంటేషన్ గంట గంటకు నిముష నిముషానికి రోజు రోజుకు ప్రతికి ఉన్నంత కాలం జరుగుతుందని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, నేను కొంచెం అలస్యంగా రావడం వల్ల ఈ దురదృష్టకరమైన వాతావరణం చూసి బాధపడుతున్నాను. ఈ నాడు శాసన సభలో ఇదివరకే అనేక దశాబ్దాలుగా అనుభవం కలిగిన వారున్నారు. శాసన సభలో మాట్లాడడానికి శాసన సభ వెలుపల మాట్లాడడానికి ఉండే తేడా అందరికి తెలిసినదే. కొన్ని సందర్భాలలో తలపని తలంపుగా ఆగ్రహావేశాలు కలిగి తొందరపాటుగా కొన్ని మాటలు దొర్లవచ్చును. వెంటనే వాటి ప్రభావం గమనించి శాసన సభ నాలుగు గోడల మధ్యనే సమసిపోవడం

ఖాసిం సభ సాంప్రదాయం ఎటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఖానన వర్గాలో ప్రత్యేకపడాలు తను కార్యకర్త ఇ రెచ్చిగి జైలుకు పోవాలంటే జైలుకు పోయినా ఫరవా లేని ముఖ్యమంత్రి అ టే —

(శ్రీ టి. అంజయ్య :— మీరు అ టున్నారు, నేను అనలేదు.

(శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :— జైలుకు పోతారా అనేది కాదు చర్చ జైలు అన్నదే వద్దు అన్నవారిని తొందరపడి జైలుకు పోతారా అనే పద్ధతిలో —

(శ్రీ టి. అంజయ్య :— మీరు అనలేదు.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు —జైలు అని సుందరయ్యగారు అన గానే ముఖ్యమంత్రిగారు తొందరపడి సమాధానం చెప్పే ప్రయత్నం చేయ నక్కరలేదు.

(శ్రీ పి. సుందరయ్య .—జైలుకు పోవడం అనేది కాలచక్రంలో ఒక భాగం ఈ సభను ఈ విధంగా అగౌరపరచిన తరువాత అది చాలా చిన్న పని.

(శ్రీ టి. అంజయ్య :— స్పీకర్ గారిని నేను ఏమైన అంటే I am sorry' I apologise

(శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :— స్పీకర్ గారిని ఉద్దేశించి నేను అనలేదు, అంటే సారీ అన్న దానితో ఈ విషయం సమాప్తం చే అం రు స్పీకరు గారి గౌరవ కాపాడాలి మనవిచేస్తున్నాను I leave t at that.

(Sri S Jaip l Reddy wanted to speak, but there was an uproar from the Treasury Benches suggesting that no further discussion be made).

Sri S Jaipal Reddy :—I never wanted to peak anything on this issue. When a senior colleague like Sri Rajeshwar Rao has suggested closing this matter I also treat it as closed But I have totally a different point of order to raise.

(There were again interruptions from the Treasury Benches)

Sri M. Venkaiaiah Naidu:—We cannot take this insult; why should people raise and prevent us om talking? I Will alone face the challenge. Unless ordered by the Chair, I won't obey them.

(Interruptions)

(శ్రీ ఆర్. చెంగారెడ్డి :—జైపాల్ రెడ్డిగారు క్లోజ్ చేసేది ఏమిటి?

(శ్రీ గౌతు లచ్చన్న :—ఈ సంప్రదాయం బాగాలేదు.

Sri S. Jaipal Reddy :—I don't agree with this. This is an insult to the House. We cannot take this insult. We are making a submission to the Chair.

ముఖ్యమంత్రిగారు చెప్పారు మేము ఒప్పుకొన్నాము వారు ఎందుకు లేస్తారు? ఇలా జరిగితే వారు 100 మంది కాదు 1000 మంది వచ్చినా కూర్చోను. I won't sit Unless ordered by the chair, I cannot oblige them. Any how, I appear to have become a red rag to the bull....

Smt. M Lakshmikantamma :—On a point of order. Everybody who wants to raise a point of order has to quote the rule..

Sri M. Venkaiah Naidu :—Under what rule Smt. Lakshmikantamma is saying ?

Sri S. Jaipal Reddy :—My point of order is, the House was adjourned

(Interruptions)

మిస్టర్ స్పీకర్ :—ఆయన ఏమి మాట్లాడుకున్నారో తెలియకుండా ఏమిటి ఈ గోల?

Sri M. Venkaiah Naidu :—Sir, they have become unwieldy.

Sri S. Jaipal Reddy :—Sir, I am on a totally different point of order. My point of order is, the House was adjourned by the Speaker on the plea that it appears that he had lost the confidence of the House and that he would consider the decision to be taken in the light of that feeling. Now, the House has been re-assembled and the Speaker, I am told, has agreed to preside over the House. I would like to know as to what exactly has happened to restore the feeling that the House has had confidence in him.

Mr. Speaker :—There is no point of order in this.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత మెగ్నానిమస్‌గా మేము ఒప్పుకొన్నాము మీరు మాకు పాయింట్ ఆఫ్ ఆర్డరుకు అనుమతి యిచ్చినపుడు ఇది ముఖ్య ఎజెండా వుందని మాటిమాటికి లేచి అడ్డు తగలడం మంచిది కాదని వారికి మీరు ఆదేశించండి. మీరు మమ్ములను పిలిచినపుడు మేము చెప్పేది వినకుండా అడ్డు తగలడం న్యాయం కాదు. మమ్ములను ఈ విధంగా బౌ డౌన్ చేస్తూంటే మేము ఊరుకోము.

(Interruptions)

Sri M. Venkaiah Naidu :—I take strong objection to their behaviour towards me and Sri S. Jaipal Reddy. We seek the protection of the Chair.

Mr. Speaker :—I donot hold only the members from the ruling party guilty of that. Members from both sides are guilty.

(చప్పట్లు)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—చప్పట్లు కొట్టమనండి, ఏమైనా చేయమనండి. మా వెనుక చేరినవారంతా మా వారు కాదు. రెవెన్యూ మంత్రిగారు ఎన్నికలలో నిలబడి గెలవలేదు నేను నిలబడి గెలిచాను. మీరు అడ్జర్న్ చేశారు మీరు మరల కన్వీన్ చేశారు చాలా ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి ఈ క్వశ్చన్స్ ఇంకొక రోజుకు పోస్ట్‌పోన్ చేసి చెక్ అప్ చేయాలి. మా పార్టీ పాటు వల్ల అడ్జర్న్ కాలేదు. ఈ క్వశ్చన్స్‌ని మరొక రోజున చేపట్టడానికి అనుమతించాలని కోరుతున్నాను

శ్రీ పి. సుబ్బయ్య :—ప్రతి రోజూ కాని, వారానికొకరోజుగాని గలభా చేసుకొంటూ బిజినెస్ సాగించాలా ? మీరు రూలింగ్ యివ్వాలి. ఇదే న్యాయం అంటే అదే చేస్తాము అనడం కాదు. ఈ హౌస్‌లో మీరు పొడిగించవచ్చు. మేము చేయవచ్చు. మధ్యమ త్రోవను చేయవచ్చు. దానికి ఒక పద్ధతి వుంది. ఏ ఇబ్బందైనా ఏమైనా చెప్పుకోడానికి అవకాశం వుంది వారు తప్పు చేస్తే పుల్ చేయడానికి మీకు అధికారం వుంది. హౌస్‌ని సక్రమముగా నడపవలసిన బాధ్యత మీది. 250 మంది అటు వున్నారు, 80 మందే ఇటు వున్నారనేది కాదు. ప్రజలు ఎవరివైపు వున్నారనేది వేరు విషయం. ఒక సాంప్రదాయం ప్రకారం చేయాలంటే ఈ హౌస్ మీద పూర్తి కంట్రోలుతో మీరు నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాము ప్రతిపక్షాల వారికి అటువైపువారు అడ్డు వస్తే అదే పద్ధతిలో మేము కూడ అడ్డము వస్తే రోజు రోజుకు, గంట గంటకు గలభా జరుగుతుంది. హౌస్ కంట్రోలును మీరు తీసుకోవాలి మా పార్టీ వారు మీ ఆదేశాలను ధిక్కరిస్తే వెంటనే మేము నచ్చజెప్పి కూర్చోపెడతాము ప్రతిపక్షాల వారుదగ్గర నేను చెప్పిన విషయాన్ని అంగీకరిస్తారనే నమ్మకము నాకు వుంది. కాంగ్రెసుపార్టీ రవుస వారి పార్టీ నాయకులు ఆ బాధ్యతను తీసుకోవాలి. చెప్పడానికి అస్తమానూ అట్లా లేవకూడదు. వారు కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ కాదు. హౌస్ చీఫ్ విప్ అట్లాగే ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కాదు. అందువల్ల వారు శాసనసభను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. వారి పార్టీ సభ్యులను కంట్రోల్ చేయడం వారి పార్టీ నాయకుల బాధ్యత. లేకపోతే సభ గౌరవప్రదముగా నడవదు. ఒకరికొకరము అడ్డములు పడితే సభ జరగదు. దీనిని దృష్టిలో పెట్టుకొని చేయాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మనము తప్పులు చేయము బయటవారు చేస్తారని అనుకోకూడదు. అందరూ చేస్తారు. తప్పులు చేయడమనేది సహజము. అసెంబ్లీ సాంప్రదాయము—అనేక రకాలైన సాంప్రదాయాలున్నాయి. 10, 15 రోజులుగా ఎట్లా చక్కగా నడిచినదో అట్లాగే ముందుకూడ నడవాలన్నపుడు సంఖ్యా బలము ముఖ్యము కాదు. ప్రతిపక్షాల బలము ముఖ్యము కాదు. ఈ రెండూ మేళవించి పనులు సక్రమముగా చేసుకోడానికి ఏమి కావాలంటే ప్రభుత్వ పక్ష సభ్యులు మాట్లాడుతున్నపుడు ప్రతిపక్షాల వారు ఏమీ ఇంటరుఫియర్ కావద్దు.

క్లారిఫికేషన్ అవసరమైతే వారు కూర్చొన్న తరువాత చైర్ పెర్మిషన్ తీసుకొని అడగవచ్చును. అట్లాగే పర్తిపక్షాలవారు మాట్లాడేటపుడు మధ్యలో అటువైపు వారు ఇంటర్ పియర్ అవసరం అవసరం లేదు. చైర్‌లోవున్న వ్యక్తి ఎవరైనా రెయిజ్ చేసిన పాయింట్స్‌పైన ఒక నిర్ణయానికి రావడానికి సహకారం, సహాయం అవసరమైనపుడు తక్కిన సభ్యులను అడగవచ్చును. అడిగినపుడు సమాధానం చెపితే, దాన్నిబట్టి నిర్ణయానికి రావడానికి అవకాశం వుంటుంది. భారతదేశము మొత్తము మీద ఆంధ్రప్రదేశ్ శాసనసభ చక్కగా నడుస్తున్నదనే భావము రావడానికి మీరంతా సహకరిస్తే అట్లా నడుస్తుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు వెంకయ్యనాయుడుగారు చెప్పినాది ప్రశ్నల గురించి నేను చాలాబాధపడుతూనే ఆ పని చేశాను. క్షైమ్ లేదు. ఏదైనా ఇంపార్టెంట్ వి వుంటే నా దృష్టికి తీసుకువస్తే వాటి గురించి నేను ఆలోచిస్తాను.

శ్రీ వి. సోమనాద్రీశ్వరరావు — 828 క్రింద ఇచ్చినవి వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— చాంబర్‌లో మాట్లాడుదాము.

Annual Financial Statement (Budget) for 1981-82
Demand — Education (contd)

శ్రీ కొరటాల సత్యనారాయణ :— అధ్యక్షా, విద్యా పద్దు క్రింద 266 కోట్లు ప్లాను క్రింద, నాన్ ప్లాను క్రింద కేటాయించడం జరిగింది, ఇది మొత్తం బడ్జెటులో 17.3 పర్సంటు అని చెప్పక తప్పదు మన లక్ష్యాన్ని చేరుకోటానికి, విద్యకు ప్రాముఖ్యం ఇవ్వాలనుకొన్నదానికి ఇది చాలదని మనవి చేస్తున్నాను. భోర్ కమిటివారు దీనికి గల ప్రాముఖ్యతను గుర్తించి కేంద్ర బడ్జెటులో 10 పర్సంటు, రాష్ట్ర బడ్జెటులో 30 పర్సంట్ కేటాయించాలని చెప్పారు. కాని మన కేటాయింపు దానికి అనుగుణంగా లేక తక్కువగా వుందని మనవిచేస్తున్నాను. మన దేశంలో తాజా లెక్కల ప్రకారం 86 17 పర్సంటు అక్షరాస్యులు వుంటే ఆంధ్రదేశంలో కేవలం నుప్పయి మంది మాత్రమే వున్నారు. మనం విద్యారంగంలో చాలా వెనుకబడి వున్నాము తమిళనాడులో అక్షరాస్యులు 47 పర్సంటు, కేరళలో 70 పర్సంటు, కర్నాటకలో 62 పర్సంటు, మహారాష్ట్రలో 48 పర్సంటు, బెంగాలులో 40 పర్సంటు అక్షరాస్యులు వుంటే మన రాష్ట్రంలో 30 పర్సంటు మాత్రమే వున్నారు. 80-81 నాటికి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకూ విద్యార్థుల సంఖ్య 52 లక్షలు వుంటే 6 నుండి 11 వరకూ 8.6 లక్షలు మాత్రమే వుంది. ప్రైమరీఅప్పర్ ప్రైమరీలలో వంద మంది వుంటే 7వ తరగతికి వచ్చేసరికి 75 నుండి 30పర్సంటు వరకూ డ్రాప్ అవుట్స్ కన్పిస్తున్నాయి. దీనినిబట్టి మన విద్యారంగంలో ఎంత వెనుకబడి వుంటున్నామో అర్థం అవుతుంది. ఇక విద్యా ఫలితాలు చూస్తే మనం గత సంవత్సరం ఎస్. ఎస్. సి. రిజల్ట్స్ చూశాము. 42 పర్సంటు పాస్ అయ్యారు. 553 హైస్కూల్స్‌లో సున్న

రిజల్ట్స్ వచ్చాయి. మన రాష్ట్రంలో మొత్తం 4885 హైస్కూల్స్ వుంటే 558 స్కూల్స్‌లో పున్న రిజల్ట్స్ వచ్చాయి. ఇందులో సగానికి పైగా స్కూల్సు గవర్నమెంటుచే, లోకల్ బాడీస్‌చే నడుపబడుతున్న స్కూల్స్. ప్రకటిస్తున్న రిజల్ట్స్‌లో ఎన్ని లోపాలు వుంటున్నాయో మనకు తెలుసు. ఇంటర్మీడియట్ రిజల్టులో జరిగిన లోపముల వల్ల ఇతర యూనివర్శిటీలో ఇతర రాష్ట్రాలకు వెళ్ళే వారికి అవకాశం లేకుండా పోయిన సంగతి మనకు తెలుసు. ప్రకటించిన రిజల్ట్స్‌లో ఎన్నో అవకతవకలు జరిగాయి.

(A. Eswara Reddy in the chair)

చెంపొరి చైర్మన్ :—ఇప్పుడు పన్నెండు గంటలు అయింది. సభ్యులు సహకరిస్తే ఒంటిగంట వరకూ డిమాండుపై చర్చ కొనసాగించి నాన్ అఫిషియల్ బిజినెస్ ఒంటిగంటకు తీసుకుందాము.

(శ్రీ పి సుందరయ్య :—ఒంటిగంటకు నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకుంటాము. అంతవరకు డిమాండ్స్ చర్చ సాగిద్దాము.

12-00noon (శ్రీ కె. సత్యనారాయణ:—అధ్యక్షా, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలను గురించి మనవి చేశాను ఇంటర్మీడియట్ పరీక్షల్లో చాలా అవకతవకలు జరిగాయి అనేది మీకు తెలుసు. ఏదో కంప్యూటరు తప్పు—ని మాది కాదు అన్నారు. From Principal to the Computer staff at all levels they are all responsible for the mistakes committed in these results. అని రెజల్లో రిపోర్టులో ఫైనలు ఫైండింగులో వారు చెప్పిన విషయం మందరికు తెలిసినదే. ఈ రోజు విద్యారంగం పరిస్థితిని చూస్తే విద్యామంత్రిగారికి గాని ఎవరికిగాని విద్యావ్యవస్థను చూచేవారికి సంతృప్తి లేదు. వారు అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు విద్యావ్యవస్థలో యీనాడు వున్న పరిస్థితి ఏమిటి అనిచూస్తే These is no atmophere in our school that is conducive to the pursuit of studies. 90% of our schools are located in bad buildings and leading to the bursting point అని చెప్పి యీనాడు పత్రంగా కనబడుతున్నది నేను తమకు చెప్పవలసిన అవసరం లేదు. మారుమూలలో కుగ్రామములో వున్న భవనాల స్థితి గురించి కాదు, ఈరోజు ఈనాడులో రాష్ట్ర రాజధాని నగరములో వున్న విద్యాలయ భవనం గురించి వ్రాయబడి వుంది. రాజధాని నగరం మధ్యలోని ఆమీర్ పేటకు దగ్గరగా వున్న ఎల్లారెడ్డిగూడ పాఠశాల గత దశాబ్దంగా శిథిల గృహములో నడుస్తున్నది. రేపో మాపో పూర్తిగా కూలే దశకు చేరుకొంది ఇప్పటికే మూడు వంతులు కూలిపోయింది. దాదాపు మూడు వందల మంది విద్యార్థులు ఆ పరిస్థితుల్లోనే చదువుకుంటున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో కొన్ని గోడలు కూలి పోయాయి. కొన్ని గదులు కప్పులు విరిగి పోయాయి. ఒకటి నుండి ఏడవతరగతి వరకు ఆ పాఠశాలలో విద్య చెలుతున్నారు. కొన్ని తరగతులు కప్పు లేని మొండిగోడల మధ్య నడుస్తున్నాయి. మరికొన్ని క్లాసులను సగం కూలిన గోడల పక్కన నిర్వహిస్తున్నారు. మూడవ తరగతిని రేపోమాపో కూలిపోయే కప్పు కింద నిర్వహించాల్సిన పరిస్థితి వీర్ప

డింది ని ఒక ఉపాధ్యాయుడు అన్నారు. నాలుగు రోజుల కిందట పీచిన గాలులకు వర్షానికి చాలా పెంకులు పగిలిపోయాయి. కొన్ని విద్యార్థుల మీద కూడా పడ్డాయి. దాంతో రెండు రోజులపాటు పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఇది ఒక రాజధాని నగరములో వున్న అమీర్ పేట విద్యాలయం యొక్క స్థితే కాదు. రాష్ట్రములోని అనేక విద్యాలయాలలో యిదే పరిస్థితి వుంది భువనగిరి లోని విద్యాలయములో ఎన్నో అవసరమైనటువంటివి లేవు ఫర్నిచరు లేదు, కనీసం బడివంతులు కూర్చోడానికి కుర్చీ లేక పిల్లలకు బ్లాకు బోర్డు గాని ఎక్విప్ మెంటు గాని ఎకామొడేషను గాని లేకుండా వున్న పరిస్థితులు వున్నవి. విద్యాలయాల్లో యీ దుస్థితిని మనం చూస్తున్నాము. స్టాఫ్ విషయం చూస్తే యీరోజు విద్యాలయాలలో విద్యార్థులను ఏ రకమైనటువంటి అడ్మిషన్లు లేకుండా చేర్చుకుంటున్నారు. ప్రాథమిక విద్యాలయాలలో ఉపాధ్యాయుడి విద్యార్థుల నిష్పత్తి 1:30 వుండాలని చెప్పారు. ఈనాడు 1:50 కి పెంచాము. సెకండరీ విద్యాస్థాయిలో 1:50 కి మించి వుండే రెండవ సెక్షను చేయాలి. కాని యీనాడు 1:65 అంటున్నారు. ప్రాథమిక విద్యాలయాలలో, సెకండరీవిద్యాలయాలలో కాలేజీలలో ఎక్కడైనప్పటికీ ఓవర్ క్రౌడెడ్ గా వుంటున్నారు. ఒక్కొక్క సెక్షనులో యావరేజ్ గా చూసే 70,80 మంది వున్నారు. రెండవ సెక్షను లేని పరిస్థితిని మనం కాలేజీలలో కూడా చూస్తున్నాము. ఈ విధంగా విద్యాలయాలు కనీస సౌకర్యాలు లేకుండా చదువుచెప్పడానికివుపాధ్యాయులు లేకుండా వేల సంఖ్యలో వుపాధ్యాయులు లేక ఖాళీలు వున్న విషయం చూస్తున్నాము, 40 వేల ప్రాథమిక విద్యాలయాలు వుంటే ఆ రంగంలో 10 వేలు ఏకోపాధ్యాయ పాఠశాలలు వున్నవి. ఒక బడి పంతులు అయిదు తరగతులకు చెప్పాలి ఎంత సంఖ్య వున్నప్పటికీ. ఒక రోజు ఆయన సెలవు పెడితే బడి వుండదు. విద్యాలయాలు యీ దుస్థితిలో వున్నవి. విద్యా ప్రమాణాలు పడిపోతున్నవి. విద్యార్థులలో నిరాశ, నిస్పృహ, అసంతృప్తి వుంది. ఈనాడున్న కాలేజీలు, విద్యాలయాలు అన్ని వ్యాపార రంగాలుగా మారిపోయినవి. అనేక విద్యాలయాలు ఎసేషన్స్ తీసుకొని వ్యాపార సంస్థలుగా తయారు అయినవి. విద్యా మంత్రిగారు మాకంటే గట్టిగా మాట్లాడుతారు, హెచ్చరికలు చేస్తూ వుంటారు, అవసరమైన చర్యలు తీసుకుంటామంటారు, పైగా పేటు విద్యాలయాలు చూస్తే గుంటూరు జిల్లాలోని నరసారావుపేటలోని బ్రహ్మానందరెడ్డి కళాశాల గురించి చర్చించాము. అక్కడ ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడం లేదు. టి.జె.వి.ఎస్ కాలేజీలో అనేక సంవత్సరాలుగా అన్యాయాలు జరిగితే ఉపాధ్యాయులకు జీతాలు, ఎరియర్సు యివ్వకపోతే విచారణ చేశారు. విచారణ నివేదికలో తేలిన విషయాలను ప్రభుత్వం అమలు జరుపుమని చెప్పినా అమలు జరపలేని పరిస్థితి వున్నది. తెనాలిలో శ్రద్ధానంద హైస్కూల్‌లో మిస్‌మేనేజ్‌మెంటు జరిపి వుపాధ్యాయులను నస్పెండు చేస్తే ప్రభుత్వం విచారణ జరిపివుపాధ్యాయులను తీసుకోవాలని చెప్పినా మేనేజ్‌మెంటు తీసుకోలేదు. అలాగే ఎ.సి. కాలేజీ చూస్తున్నాము, ఇలాంటి అనేక విద్యాలయాలు పట్టణాలలో కూడా చూస్తున్నాము, పట్టణములోని వివేకానంద విద్యాలయములో

కుంభకోణం జరిగింది. అవినీతి వుందని నిన్న స్పష్టం గా చేయడం జరిగింది. 14 విద్యాలయాలలో ప్రభుత్వం విచారణ జరిపి, డబ్బు దుర్వినియోగం చేశారని, ఉపాధ్యాయులకు సర్వీసు రెగ్యులేషన్సు కన్సల్టేషన్సు యితరసౌకర్యాలు యివ్వలేదని, ఎంక్వయిరీ ఆఫీసర్సు రిపోర్ట్సు వున్నవి. ప్రయివేటు రంగములో వున్న విద్యాలయాలు అన్ని యీ దుస్థితిలో వుండి వ్యాపార సంస్థలుగా తయారు అయి డొనేషన్సు తీసుకుంటున్నాయి. టి.జె.వి.ఎస్.కాలేజికి ఎం.కాం.యిచ్చాము, అక్కడ 500 నుండి 1000 రూపాయలు యివ్వనిదే సీటు రాదు, ప్రైవేటు కాలేజీలలో సీట్సు డబ్బు యిచ్చుకొని కొనుక్కునే పరిస్థితి వుంది. ఇలాంటి విద్యాలయాలన్ని ఈ దుస్థితితో ఉంచే, ప్రతిరోజు శాసనసభలో అనేక విషయాల మీద చర్చిస్తూ ఉంచే ప్రభుత్వం ఈనాటికి అయినా ఒక నిర్ణయానికి వచ్చి ఉండవలసింది. నిజంగా ఈ ప్రయివేటు విద్యాలయాలయొక్క స్థితి ఎంతో సీరియస్‌గా మనముందు ఉంది. విద్యాలయాలు వ్యాపార సంస్థలు అయినాయి. ఉపాధ్యాయులను పీడించే విధంగా తయారైనాయి. విద్యా ప్రమాణాలు పడిపోయాయి. ప్రభుత్వంయొక్క ఏ ఉత్తర్వులను పాటించని పరిస్థితులకు ఈ విద్యాలయాలు వచ్చాయి. అటువంటప్పుడు ప్రభుత్వం ఇక ముందైనా ప్రయివేటు కాలేజీలకు అనుమతి ఇవ్వకుండా ఉండాలి. పెచ్చరికలు చేస్తూ ఉంటారు కాని ఆచరణలోకి వచ్చేప్పటికి ప్రయివేటు కాలేజీలకు అనుమతి ఇస్తున్నారు. ఈనాడు ఇంజనీరింగు కాలేజీలకు, మెడికల్ కాలేజీలకు అనుమతి ఇస్తున్నారు. ఈనాడు ఇంజనీరింగు కాలేజీలో కాపిటేషను ఫీజు 25 వేలనుంచి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. మెడికల్ కాలేజీలో లక్ష 25 వేల రూపాయలు తీసుకొంటున్నటువంటిపరిస్థితులు ఉన్నాయి. ప్రయివేటు కాలేజీలలో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా కట్టుబానిసలుగా తయారు చేస్తున్నారు. ఇనాడు ఈ రకమైన పరిస్థితులలో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. తీవ్రమైన నిరాశనిస్పృహలు ఏర్పడినవి. అసలు మన విద్యాలయాల నిర్వహణ తీరు ఏమిటి? ప్రోపర్ టీచింగు స్టాఫ్ ఉందా. ప్రోపర్ అకామడేషను ఉందా. ప్రోపర్ ఎక్విప్‌మెంటు ఉందా? ఇవన్ని లేకుండా విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తాము అంటే ఎలాగ సాధ్యం అవుతుంది? నేటి సమాజంయొక్క లక్ష్యాల అభివృద్ధికి అనుగుణంగా ప్రజాస్వామ్యం, లౌకిక రాజ్యాంగం సోషలిజం లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులను అభివృద్ధి చేస్తామంటే ఏవిధంగా సాధ్యం అవుతుంది? ఈ విద్యా వ్యవస్థలోని ఇన్ని పరిణామాలు చూటి ఎవరైన విద్యార్థులు పాసైతే వారికి ఉద్యోగాలు దొరకని పరిస్థితి కనిపిస్తున్నది. అదేవిధంగా వారికి సీట్సు దొరకని పరిస్థితులు కనిపిస్తున్నాయి. బి.ఎస్.సి ఫస్టు క్లాసులో పాసై పోస్ట్ గ్రాడ్యుయేషనులో సీటు దొరకని విద్యార్థులు అనేకమంది ఉన్నారు. విద్యార్థులు శ్రమపడి చదువుకొని పాసైయటకు వస్తే కొన్ని సంవత్సరాలుగా వారికి ఉద్యోగాలు దొరకని పరిస్థితి ఉంది. ఈనాడు మన విద్యా వ్యవస్థ నేటి సమాజాభివృద్ధికి అనుగుణంగా

విద్యార్థులను ఉత్పత్తి చేయడం కాకుండా ఒక నిరుద్యోగ సైన్యాన్ని సృష్టిస్తున్న దని మనవి చేస్తున్నాను. దేశం మొత్తంగా చూసినా, రాష్ట్రంలో చూసినా ఏ ఏడాదికా ఏడాది నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడం మన అనుభవంలో చూస్తున్నాము. అందువల్ల ఈనాడు విద్యార్థులలో ఒక తీవ్రమైన అందోళన, అసంతృప్తి కనిపిస్తున్నది. ఈనాడు మన సినిమాలు, దేశంలో వస్తున్న సాహిత్యం బ్లూ ఫిలిమ్సు, మొదలైన వాటి ప్రభావం విద్యార్థులమీద కనిపిస్తున్నది. విద్యాలయాల గురించి మొన్న ప్రశ్న కూడా వచ్చింది. విద్యాలయాలలో సారా దుకాణాలున్నాయని వచ్చింది. అమీర్‌పేట విద్యాలయం పక్కన సారా దుకాణం ఉందని పత్రికలలో వచ్చింది. అందుచేత విద్యాలయాల దగ్గిర ఆటువంటి దుకాణాలు లేకుండ చూడవలసి బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. ఇవన్ని విద్యార్థులలో చాలా చెడ్డ పరిణామాలు కలిగిస్తున్నాయి. వీటి గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ నాడు 210 రోజులు, 230 రోజులు విద్యాలయాలు పనిచేయాలంటే ఎన్ని రోజులు నడుస్తున్నాయో మనకందరికీ తెలుసు. ఉపాధ్యాయుల అందోళనలు, విద్యార్థుల అందోళనలు ఈ విధంగా నడుస్తున్నాయి ఈ అసంతృప్తికి. ఈ అందోళనలకు విద్యాలయాలు మూతపడడానికి ప్రధానమైన కారణం మన విద్యా వ్యవస్థలలో ఉన్న దుగ్ధతలు, జాడ్యం అని మనవిచేస్తున్నాను. ఈ విద్యా వ్యవస్థలో ప్రభావమైనమార్పులు రావాలి పాత విద్యా విధానాలే కొనసాగుతున్నాయి. మెకాలే విద్యా విధానంలో అక్కడక్కడ కొన్ని మార్పులు చేసి అనులు చేస్తున్నాము, ఇది న్యాయం కాదు. తీవ్రమైన మార్పులు రావాలని కేంద్ర ప్రణాళికా నిపుణుల సంఘం, మన రాష్ట్ర ప్రభుత్వం, మన విద్యాశాఖామాత్యులు ఎన్నో సందర్భాలలో చెబుతున్నారు. జనవరిలో ఎడ్యుకేషనల్ సెమినారు, వైస్ ఛాన్సలర్స్ కాన్ఫరెన్సు జరిపారు. ఆటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఏమి జరుగుతున్నది. మన రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలు చూడండి. అభ్యుదయ పాఠశాలలు పెట్టారు, అందులో ఏమి సాధించారు? ఈనాడు దాదాపు 700 అభ్యుదయ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో ఈనాడు చేసిన మార్పు ఏమిటి ? సిలబస్‌లో ఏమైనా మార్పు వుందా, ఇతరత్రా ఏమైన మార్పు ఉందా? ఒక్కటే ఒక మార్పు ఉంది. అది వ్యాయామం, విద్యార్థికి వ్యాయామం చేయడంలో శిక్షణ ఇచ్చుట. దీనిని ఈ 700 పాఠశాలలలోనే ఎందుకు ప్రవేశపెట్టారు? మనకు ప్రాథమిక పాఠశాలలు 40 వేలు ఉన్నాయి. వాటిలో ఇది ప్రవేశ పెట్టవచ్చు. కాలేజీ స్థాయిలో – అన్ని స్థాయిలలోను ఇది ప్రవేశ పెట్టవచ్చు. ప్రవేశపెట్టిన అభ్యుదయ పాఠశాలలో ఉదయం 6 గంటలకు రావాలి, మళ్లి 9 గంటలకు రావాలి. 5వ తరగతి విద్యార్థి అయితే 12-40 ని.ల వరకు ఉండాలి. 6,7వ తరగతి విద్యార్థులైతే 1-20 ని.ల వరకు వుండాలి. మరల సాయంత్రం 4 గంటలకు వచ్చి 6 1/2 గంటల వరకు వుండాలి. అంతేగాని విద్యా రంగంలో ఏమైన మార్పులు వచ్చాయా? అభ్యుదయ పాఠశాలలో విద్యాభివృద్ధికి ఏమైన మార్పు వుందా? ఈ 700 అభ్యుదయ పాఠశాలలు

పెట్టడం వల్ల ఏమైన లాభం వుందా? అలాగే ఒకేషనల్ కోర్సులు వున్నాయి. మన దేశాభివృద్ధికి అనుగుణంగా మన విద్యా వ్యవస్థ వుండాలి. దానికి అవసరం అయిన మార్పులు తీసుకొని రావాలి. ఎోకేషనల్ కోర్సులను మేము ప్రవేశ పెట్టామని చెబుతున్నారు. నామ మాత్రంగా మేము సీట్లు పెట్టున్నామని ప్రభుత్వం సంతృప్తి పడితే పడనివ్వండి. వారు 1979-80లో 22 కాలేజీలలో ఆ కోర్సులను ప్రవేశ పెట్టారట. 1980-81 లో 48 కాలేజీలలో ప్రవేశ పెట్టామని చెపుతున్నారు. ఈనాడు నేను అడుగుతున్నాను. మనం ప్రారంభించిన ఈ ఎోకేషనల్ కోర్సులకు స్టాఫ్ వుందా, ఎక్విప్‌మెంటు వుందా అడిషనల్ ఎకామడేషన్ వుందా? నేను తెనాలి ఉమెన్స్ కాలేజీ విషయము మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. గత సంవత్సరం అక్కడ డిప్లమో ఇన్ ఫార్మసీ అని పెట్టారు. ఇప్పటికి అక్కడ ఉపాధ్యాయులు లేరు. ఏదో కండ్లనీళ్ళు తుడవడానికి పెడితే ప్రయోజనమేమిటి? కాబట్టి మీరు పెట్టినటువంటి ఎోకేషనల్ కోర్సులను తగ్గించండి. అసలు మీరు పెట్టినటువంటి ఎోకేషనల్ కోర్సులు యే మేరకు జయప్రదం అయినాయి. ఎంతవరకు అమలు జరుగుతున్నాయి. స్టాఫ్ ఎక్కడ వుంది, ఎక్విప్‌మెంట్ ఎక్కడ వుంది, ఎకామొడేషన్ ఎక్కడ వుంది? వాటన్నింటికి వారు ఇస్తున్నటువంటి డబ్బు నామమాత్రం. 1980-81 లో 45 లక్షల రూపాయలు మేము ఇచ్చామని అంటున్నారు. అది యిచ్చి యీ వేళ 70 కాలేజీలలో మేము ఎోకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టామని సజావుగా వుందని సంతృప్తిపడితే వారిని సంతృప్తి పడనివ్వండి. మేము మాత్రం సాటిస్‌ఫై కావడం లేదు, మేము చాలా సీరియస్‌గా తీసుకొంటున్నాము. విద్యావ్యవస్థలో మార్పు రావాలి, విద్యావిధానంలో సమూలమైన మార్పు రావాలి అని అందరూ అంటున్నారు. మార్పురావాలి అని అనుకుంటే చాలదు; అది మారి తీరాలి అని మనవి చేస్తున్నాను ఇప్పుడు మన యూనివర్సిటీస్ ఏ స్థితిలో ఉన్నాయి మనం ఇంకొక యూనివర్సిటీ పెట్టబోతున్నాము అన్నారు అది మంచిదే. కాని ఆ యూనివర్సిటీలలో అన్ని నామినేషన్సు మీదనే జరుగుతున్నాయి. నాగార్జున విశ్వవిద్యాలయానికి సర్వేశ్వరరావుగారిని వైస్ ఛాన్సలర్‌గా వేశారు. ఆయన ఈ సిండికేటులో ఉండడం నిరుపయోగముగా ఉంది దీనిని మనం ఏమీ చేయలేము అని చెప్పి చివరకు ఆయన రిజైను చేశారు. తిరుపతి యూనివర్సిటికి శాంతప్పగారిని వేశారు. వారు వెళ్లిపోయారు. ఈ అటానమస్ యూనివర్సిటీలకు అవి స్వయం పోషకంగా ఉండడానికి వాటికి గ్రాంట్లు ఇవ్వకపోవడం వాటికిఅటానమస్‌గా కొనసాగడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంమూలాన ఇట్లా ఉందని మనవి చేస్తున్నాను. ఈ విశ్వ-

11.00 a.m విద్యాలయాలను ప్రభుత్వేము యొక్క జేబు సంస్థలుగా వారి ఇష్టము వచ్చిన వారిని దానిలో నింపుకోడానికి వాటిని ఉపయోగిస్తున్నారు. ఈ నాడు సిలబస్ మార్చడానికి ఎంతో ప్రయత్నం చేశాము అన్నారు. ఈశ్వరీ బాయి కమిటీని వేశారు. ఆ కమిటీ చాల శిఫార్సులు చేసింది ఇక ఈ సిలబస్ ఇచ్చిన తరువాత పుస్తకాలు తయారు చేస్తారు. మరి ఆ పుస్తకాలను విద్యా శాఖవారు ఏమైనా

చూస్తున్నారా అని అడుగుతున్నాను. వాటిని రివ్యూచేయటం లేదు. వాటిలో అనేక లోపాలు ఉంటున్నాయి. ఒక పుస్తకములో ముద్రాను ఆంధ్ర తీరములో ఉన్నదని చిత్రించబడింది. ఇండియా పటములో ఆంధ్ర తీరములో ముద్రాసుని గుర్తించారు. నాలుగవ తరగతి విజ్ఞాన శాస్త్రములో ఎద్దులను గేదెలను వ్యవసాయానికి ఉపయోగిస్తారు. దున్నపోతులను వ్యవసాయానికి ఉపయోగిస్తారు. గేదెలు పాలు ఇస్తాయి, అని ఉంది. ఈ విషయాలు మనం విద్యార్థులకు వేరే బోధించవలసిన అవసరము ఏమి ఉంది? అది అందరికి తెలిసినదే కొన్ని చోట్ల ఎప్పుడైనా గేదెలను కూడా వ్యవసాయానికి ఉపయోగించవచ్చును. ఇది జనరల్ ఫీచరు. అది విద్యార్థులకు మనం చెప్పనక్కరలేదు. తరువాత 52 వరకు జిల్లా బోర్డులు ఉన్నాయి, తరువాత జిల్లా పరిషత్తులు వచ్చినాయి అని ఉంది. ఐదవ తరగతి సాంఘిక విజ్ఞానంలో బెంటింగును గురించి ఒక గొప్ప వ్యక్తిగా ప్రజల సంక్షేమానికి పాటుబడిన వ్యక్తిగా చిత్రించారు. ఆయన సామ్రాజ్య కాంక్షగల వర్తక సంఘ ప్రతినిధి. తాజమహలు లాంటి ఒక గొప్ప కట్టడాన్ని పడగొట్టి ఆ చలువరాళ్లను తమ దేశానికి పంపడానికి ప్రయత్నం చేసిన వ్యక్తి. అలాంటి ఒక బ్రిటిష్ ఉద్యోగి ఒక గొప్పవ్యక్తిగా సృష్టించవలసిన అవసరం ఏమిటి? మేమునిలబడుని మార్చాము ఈశ్వరీబాయికమిటీ మనం తయారు చేస్తున్న పాఠ్యపుస్తకాలు ఎంతవరకు ఉపయోగకరంగా ఉన్నాయి అనేది రెవ్యూచేసుకోవాలి, లేకపోతే విజ్ఞానం పట్ల మాకు చాల అభిమానం ఉంది శ్రద్ధ ఉంది అని చెప్పడంఅర్థంలేదు. మైనారిటిస్ గురించి చెబుతారు ఈవేళ ఉర్దు పండిట్స్ పోస్టులు 400 వేకెన్సీలు ఉన్నాయి. గుంటూరు జిల్లాలోనే 40 దాకా ఉన్నాయి. చిత్తూరులో ఉర్దు టెక్స్ట్ బుక్స్‌లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు. ఈదుస్థితిని మార్పు చేయాలంటే ఈ విద్యా వ్యవస్థను సమూలంగా మార్పు చేయాలి. శాస్త్రీయ విద్యా విధానాన్ని రూపొందించాలి స్వయం ఉపాధి కల్పించే వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. మాతృభాషలో విద్యాబోధన జరగాలి. హిందీని మనం ప్రాథమికస్థాయిలో ప్రవేశపెట్టినాము. కాని ఉపాధ్యాయులు లేరు. ప్రాథమిక స్థాయినుంచి ఉన్నతస్థాయివరకు కూడా మంచి స్టాఫ్ కి ఎకామడేషను, ఎక్విప్‌మెంటు వీటిన్నిటిని కల్పించాలని మనవి చేస్తున్నాను. పిలలని పరిస్థితులకు అనుగుణంగా మార్చవలసిన అవసరం ఉంది. డైరెక్టరేటుని డిసెంట్రలైజు చేసి క్రిందిస్థాయివరకు పనులు జరగేదానికి అవకాశం కల్పించాలి. నాకు పి.వి. సుబ్రమణ్యం అని ఒక రిపెర్టు టీచరు నాకు లేఖ వ్రాశారు. అయనకు పెన్షను రావడం లేదు. కంటిన్ జెన్సీ గ్రాంటు రిపెర్సంటు ఇస్తున్నారు గాని అది కాగితాలమీదనే ఉంటుంది. ఏమీ సరిపోవడంలేదు. ఈ మన విద్యా రంగం ఉన్నటువంటి దుస్థితిలో మరొక రంగంలేదు ఇంత అసంతృప్తిగా ఉన్నది ఇంకొకటి లేదు. మన సమాజంలో ఉన్న సార్వజనిక విద్య కవల్ సరీ ఎద్యుకేషను అంటారు. ఇది నామమాత్రంగానే ఉన్నది. ప్రాథమిక స్థాయిలో మాటికి 25 డ్రాప్ అవుట్స్ ఉంటున్నాయి. ఎందుకు ఇట్లా జరుగుతోందనేది జలో చించాలి. వారికి ఉచిత భోజనము మొదలైన సౌకర్యాలు కల్పించాలి. ఏదో సంవత్సరానికి

ఇంత అని నామమాత్రంగా ఉంచే చాలదు. బడ్జెటులో అంకెలతో సరిపోదు. నేటి విద్యార్థులకు ఎక్కువ సౌకర్యాలను కలిగించాలి విద్యావ్యవసను సమూలంగా మార్చుచేయాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

12.30 p. m శ్రీ ఎస్. విజయరామరాజు.—అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ విద్య సంబంధించి గౌరవనీయులు విద్యా శాఖామాత్యులవారు ప్రవేశ పెట్టిన ఈ డిమాండును సమర్థిస్తూ కొన్ని సూచనలు నేను చేయబలచాను. మన అంధ్రప్రదేశ్ అతురక్రమంలో అగ్రగామిగా ఉన్నప్పటికి అన్ని రంగాలలోనూ వెనుకబడిఉంది ముఖ్యంగా విద్యారంగంలో. 1981 వ సంవత్సరం సెన్సస్ ప్రకారము మన యొక్క అక్షరాస్యత పెర్సంటేజి కేవలం 29 పర్సంటు మాత్రం ఉంది ఈ గణాంకాలలో చూసినప్పుడు, ఇతరులు అనేప్పుడు సిగ్గుపడాలి బాధగా ఉంది. 1981 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా 5 కోట్ల 34 లక్షలు ఉంటే ఇందులో అక్షరాస్యులు అంటే చదవడం, వ్రాయడం పరిజ్ఞానం కలిగినటువంటి వారు 1 కోటి 60 లక్షల మంది అంటే 26 శాతం అన్నమాట. మొత్తం దేశం సంగతి ఎలాపున్నా దక్షిణాది నాలుగు రాష్ట్రాలలో మనము వెనుకబడి ఉన్నాము. కేరళ దేశంలో అగ్రస్థానంలో ఉంది. అక్కడ 70 శాతం అక్షరాస్యత ఉంది. పోని కేరళతో నిలబడడం సాధ్యం కాదు అనుకొందాం తమిళనాడులో జనాభా 4 కోట్ల 80 లక్షలు ఉంటే అక్కడ అక్షరాస్యులు 2 కోట్ల 29 లక్షలు ఉన్నారు. అంటే అక్కడ 49 శాతం ఉన్నారు తమిళనాడు కంటే మనం ఇంకా 20శాతం వెనకబడి ఉన్నాము. కర్ణాటకలో జనాభా 3 కోట్ల 70 లక్షలు ఉంటే అక్షరాస్యులు 1 కోటి 42 లక్షలు ఉన్నారు. అంటే 39 శాతం ఉన్నారన్న మాట. 1981–82 సంవత్సరం బడ్జెటులో మనం రు 266 కోట్లు విద్యకు ఖర్చుపెడుతున్నాము. ఇందులో వయోజన విద్యకు కేవలం రు.80 లక్షలు మాత్రమే మన ప్రభుత్వం కేటాయించింది. మన ఈ నిరక్షరాస్యత తగ్గించడానికి ఈ రు.80 లక్షలు ఏమాత్రం చాలదు. ముఖ్యంగా వెనకబడిన జిల్లాలైన విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం, అదిలాబాదు, మొదలైన జిల్లాలలో ఈ నిరక్షరాస్యత ఇంకా ఎక్కువ శాతంలో ఉంటుంది అందుకు ఈ వయోజన విద్యాలయాలు ఎక్కువగా స్థాపించవలసిన అవసరం ఉంది. మాడిల్లాలో ఇప్పటివరకు ఒక్క వయోజన విద్యాకేంద్రం కూడా కనిపించలేదు. ఇప్పటికైనా ఈ కేంద్రాలు ఎక్కువగా స్థాపించే విషయం మేధావి అయిన విద్యామంత్రిగారు ఆలోచించి చేస్తారని మనవి చేస్తున్నాను. ప్రాథమిక విద్యలో బి.సి. ఇలో చాలామంది తమపిల్లలను బడికి పంపించడం లేదు. దీనికి తల్లితండ్రులలోని అజ్ఞానమే కారణం. ప్రాథమిక స్థాయిలో విద్యాలయాలలో హాజరుని పెంచేందుకు వారి తల్లితండ్రులను ఎడ్యుకేట్ చేయవలసి యుంటుంది. విద్యవల్ల కలిగే లాభాల గురించి వారికి తెలియజేసేందుకు వారికి కార్టూమెంటరీ ఫిల్మ్‌లు మొదలైనవి చూపించవలసిన అవసరం ఉంది. ప్రాథమిక విద్యాస్థాయిలో గిరిజనులకు మాత్రమే ఫ్రీ హాస్టల్ సౌకర్యాలు ఉన్నాయి, ఎస్.సి., బి.సిలకు లేవు. వారికి కూడా గిరిజనులకు మాదిరిగానే 1వ తరగతి నుంచి

కూడా ఉచిత హాస్టలు సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. ఉన్నత విద్యలో విద్యను పూర్తిగామార్చాలి విప్లవాత్మకమైన మార్పులు చేపట్టవలసిన అవసరం ఉంది. అందుకనే విద్యా విధానం పూర్తిగా మార్చాలి ప్రాథమిక విద్య స్థాయి నుంచి ఉన్నత విద్య స్థాయివరకు మార్చివేసి శాస్త్రీయ విద్యావిధానాన్ని చేపట్టాలి. ఉదాహరణకు తెలుగు క్లాసులో ఈ భూమండలాన్నంతా ఆదిశేషుడు మోస్తున్నాడు అంటున్నారు సైన్సు క్లాసులో ఈ భూగోళం మూడు చుట్లు తిరుగుతూ తనచుట్టు తాను తిరుగుతు ఉంటుంది అని బోధిస్తున్నారు. విద్యార్థి తెలుగు మాస్టర్చుచెప్పింది నమ్మాలా సైన్సు మాస్టరు చెప్పింది నమ్మాలా? ఈ ద్వంద్వ విధానం మార్చి సరైనవిధానం పెట్టాలి. ప్రతి హైస్కూలుకు ఒక బి.సి, ఎస్.టి హాస్టలును పెట్టి ఆ విద్యార్థులను ఆకర్షించాలి. ఈ హైస్కూల్స్ ఒక్కొక్కటి 10 మైళ్ళు నడిచి వెళ్లలేరు అందువల్ల 2 మైళ్లకు ఒక హైస్కూల్ పెట్టి విద్యార్థులను ఆకర్షించేటట్లు చేయాలి. జూనియర్ కాలేజీల విషయం చూస్తే నా నియోజకవర్గంలో ఒక్క కాలేజీ కూడా లేదు నాది ఎస్.టి. నియోజకవర్గం అక్కడ కూడా మీరు కాలేజీకి రుపాయలు ఇవ్వండి ప్రజలు విరాళం ఇవ్వకపోతే స్థాపించం అంటున్నారు విద్యనుకూడా కొనుక్కోవాలా? విద్యాలయాలు పెట్టడానికి మా వంచి విరాళాలు కావాలా? ఇతర రాష్ట్రాలలోచూస్తే అక్కడ వారు విరాళాలు అడగకుండా అనేక కాలేజీలు స్థాపిస్తున్నారు. ప్రజలు విరాళం ఇవ్వాలనడం ఏమీ బాగుండలేదు. మీరు ఉచితంగా విద్య ఇవ్వడం పోయి కాలేజీకి డబ్బు కావాలంటే ఎట్లా? ప్రజల దగ్గర పిండికి గుడ్డకే డబ్బు లేకపోతే పాఠశాలలకు విరాళాలు ఎక్కడనుంచి ఇస్తారు? విరాళాలు పద్ధతి మానివేయమని, అందరికి ఉచిత విద్యా బోధన చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :— جناب اسپیکر صاحب۔ تعلیم کے تعلق سے جو ڈیمانڈ پیش کیا گیا ہے مجھے اس تعلق سے چند تجاویز ایوان کے سامنے اور منسٹر صاحب کے سامنے رکھنا ہے۔ تعلیم کا مسئلہ بہت اہم ہے۔ اس مسئلہ کے تعلق سے خصوصاً اقلیتوں میں بے چینی پھیلی ہوئی ہے۔ اس کا اصل سبب یہ ہے کہ پرانے شہر میں جو اردو کے مدارس میں وہ رفتہ رفتہ ختم کئے جارہے ہیں۔ بعض جگہ ایک ہی مدرسہ میں دو مدرسہ شفٹ سسٹم میں چلائے جارہے ہیں جس کی وجہ سے لوگوں کو شکایت ہو رہی ہے۔ تعلیم کے ڈیمانڈ میں کروڑہا روپیہ رکھے گئے لیکن پرانے شہر میں ایک بھی مدرسہ ایسا نہیں ہے جس کی عمارت نہ گر گئی ہو۔ نہ تو ان میں فرنیچر ہے نہ اور ضروری سامان۔ بار بار نمائندگی کے باوجود اس کا خاطر خواہ انتظام نہیں ہوتا۔ انجمن ترقی اردو کی جانب سے سنہ ۱۹۷۸ع میں لڑکیوں کے لئے ایک ٹریننگ اسکول قائم کیا گیا تھا۔ اس وقت کے چیف منسٹر صاحب نے اس کے سنگ میلہ ہونے کا اعلان کیا لیکن اب تک اس پر عمل نہیں کیا گیا۔ اسی طرح اضلاع میں جو

اردو ٹیچرس کی جائدادیں خالی ہیں ان کو ٹرینڈ ٹیچرس کے ذریعہ پر نہیں کیا گیا ۔ بیچارے سیمنوں میں بھی یہ ایسی ہو رہی ہے اردو ٹیچرس کی جائدادیں تلگو ٹیچرس کے ذریعہ پر کی جا رہی ہیں ۔ اس طرح اردو والوں کی حق تلفی ہو رہی ہے ۔ اس لئے اردو بیچروں کی جائدادوں کو اردو ٹیچروں کے ذریعہ پر کرنا چاہئے ۔ اس طرح سے جو اردو ٹرینڈ ٹیچرس بیروزگار ہیں انہیں روزگار مل سکے گا ۔ تقریباً (۷) سو جائدادیں اس قسم کی خالی ہیں اگر انکو پر کیا جائے تو ان کی بیروزگاری کا مسئلہ حل ہوسکے گا ۔

کچھ عرصہ قبل پرانے شہر میں حورسید شاہ کی دیوڑھی میں ایک شاعرہ ہوا جسمیں خود مسٹر صاحب بھی موجود تھے ۔ اس عمارت میں گرلز جونیر کالج ہے ۔ یہ عمارت کافی بڑی ہے ۔ جس میں کھیل کے لئے میدان بھی ہے ۔ اگر حکومت اس کو حاصل کرنے کے لئے قدم اٹھائے تو ٹھیک ہوگا ۔ اس کے علاوہ ایک بی ۔ پس ۔ ڈیپلو کورس ہے جس کو عثمانیہ یونیورسٹی نے تسلیم کیا ہے ۔ لیکن جو لڑکے اس کورس کو پاس کرتے ہیں ان کو ملازمت نہیں دیجاتی ۔ ان لوگوں کو بھی روزگار دلانے کے لئے قدم اٹھایا جائے ۔ اپنی بجٹ اسپیچ میں مسٹر صاحب نے کہا کہ اسپورٹس کے لئے سنٹرس قائم کئے جارہے ہیں ۔ میں کہونگا کہ پرانے شہر میں بھی ایک سنٹر قائم کیا جائے تاکہ وہاں کے نوجوانوں میں اسپورٹس سے دلچسپی پیدا ہوسکے ۔ بجٹ میں کتب خانے قائم کرنے کے لئے بہت سی امداد دینے کا ذکر کیا گیا ۔ لیکن میں کہونگا کہ پرانے شہر میں جہاں شہر کی (۵۰) فیصد آبادی رہتی ہے ایک بھی اردو کتب خانہ قائم نہیں کیا گیا اس پر توجہ کی ضرورت ہے ۔

خانگی مدارس کو رکگنائز کرنے کے لئے (۳۵) ہزار روپیہ ڈپازٹ رکھنے کی سرط رکھی گئی ہے ۔ اگر یہ سرط پوری نہیں کی گئی تو اسکو رکگنائز نہیں کیا جاتا ۔ میں چاہونگا کہ یہ سرط نکال دیجائے تاکہ خانگی مدارس کی ہمت افزائی ہوسکے ۔ اگر آپ ان خانگی اسکولس کو گرانٹ نہیں دے سکتے تو کم از کم وہاں کے ٹیچروں کی تنخواہیں ہی دی جائیں تاکہ ان لوگوں کو سہولت ہوسکے ۔

(శ్రీ దామ శ్రీనివాసరావు :— అధ్యక్షా, మన విద్యా శాఖకు మన యొక్క ప్లానింగ్ విధానములో, బడ్జెటు విధానములో ఎంత ప్రాముఖ్యత దొరుకుతోందో మనమందరము ఆలోచించాలి. దీనిని తగిలట్టుగా దొరకడం లేదు దానిని సాధించడానికి అందరము కృషి చేసి, కొన్ని పనికిరానటువంటి—మైనర్ ఇరిగేషన్ మిరలైన వాటిని డైవర్టు చేసి ఆ బడ్జెటు ఎలొకేషన్సు మనము విద్యా శాఖకు ఇవ్వడం ఎంతైనా అవ రం. ప్లాన్ ఎలకేషన్స్ విషయములో అరవ

సంచవర్ష ప్రణాళికకు కేటాయింపు జరుగుతుంది. ఈ కేస్ లో మాత్రం ఇది పరిపోయేటటువంటి పరిస్థితి లేదు. ఈ కొరకు ఎంత అని నిర్దేశించామో, ఆ ప్లాన్ లో ఎంత నిధి సరిపోవు కాబట్టి దీనికి ఈ నిధులు ఎలా పెంచుకోవాలి అనే విధానం, పద్ధతులను ఎక్కువ ఏమున్నదనే నిర్ణయం చేయడం ఎంతో అవసరం. ఉదాహరణకు యూనివర్సలైజేషన్ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి ఆరవ ప్లాన్ నోట్ లోనే ఉంది. అందులో we have provided 476 only. 1145 have to be recruited..... అయితే ఉపాధ్యాయులను రిక్రూట్ చేయవలసిఉంది. దానికి తగినన్ని నిధులు ఈ బడ్జెటు ఎస్టిమేట్స్ లో ఉన్నాయా అంటే లేవు. అదే విధంగా అప్పర్ ప్రైమరీ స్కూల్సులో 1000 పాపులేషన్ ఉన్న దానికి కిలోమీటరుకు 8066 పాపులేషన్ కి 0 వాటిని ప్రొవైడ్ చేయడం జరిగింది అంటే 1456 కి యింకా ప్రొవైడ్ చేయాలి. ఆరవ ప్లాన్ లో 1200 వరకే ప్రొవైడ్ చేయగలుగుతాము అని టార్గెట్స్ ఫిక్స్ చేశాము. 6వ ప్లాన్ ఎస్టిమేట్స్ కూడా రివైజ్ అయ్యాయి. మొత్తము ప్లాన్ రూ 4100 కోట్లు ఉంటే రూ 810 కోట్ల వరకు వచ్చింది. ఇంకా ఇన్ క్రీజ్ అయితే ఈ ఉపాధ్యాయుల కొరకు ఎంత కావాలి అనేది తెలిసి చాలా అలాగే మొత్తము 69,472 క్లాస్ రూమ్స్ కావాలి అంటే 0కోట కావాలి. ఒక్కొక్క దానికి రూ. 12 వేలు అన్నారు. ఇప్పుడు ఈ రూ. 12 వేలతో ఒక్క రూమ్ అయ్యేటటువంటి పరిస్థితి లేదు. దీని కొరకు మన లెక్క ప్రకారంగా పంచవర్ష ప్రణాళికలో రూ 10 కోటు కావాలని ఉంటే మన బడ్జెటులో 18.6 వేల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇంకా వెళ్ళవలసి వెళ్ళినవాళ్ళకు పాఠశాలలు లేవు, పాఠశాలలు ఉన్నా ఉపాధ్యాయులు తగిన రూమ్స్ లేవు తరగతులు ఒక్క ఎక్కడ ఎమైనా ఉన్నా ఉపాధ్యాయులు లేరు. ఏ కోపాధ్యాయుడు ఉన్నా అయిన తరగతులకు చెప్పలేడు. ప్రాథమిక పాఠశాలలో చాలామంది ఉపాధ్యాయులు లేరు. ఎక్కడికి వెళ్లినా ఎవనాలు లేవని, భవనాలు కావాలని, ఉపాధ్యాయులు కావాలని, పాఠశాలలు కావాలని వల్లమాలిన పరిషత్ పార్లమెంటులోనూ చెపుచున్నారు. పట్టణాలలో కూడా ఇబ్బందులు లేవు. తాలూకా పార్లమెంటులలో గాని, జిల్లా పార్లమెంటులలో గాని ఈ పాఠశాలలు మిస్టు సిస్టమ్ మీద నడుస్తున్నాయి. హైదరాబాదు సిటీలో ఒక్కొక్క షోట రెండు మూడు షిఫ్టులలో స్కూల్సు నడస్తున్నాయి. అలా జరిగే దుర్గతి మన పాఠశాలల్లో భవనాలకు సంబంధించి ఉంది. అయితే ఈ బడ్జెటు ఎలకేషన్ లో– 81–82 సంవత్సరానికి ఏమైనా ప్రత్యేకత ఉందా అంటే ఇందులో పాత వాటిని రివ్యూవ్ చేయడానికి ఉంది కాని కొత్తగా ఎంత మంది టీచర్సు ని అపాయింటు చేయబోతున్నాము ఏ ఏ శాఖలకు బడ్జెటులో తగినన్ని నిధులు చూపెట్టాము అంటే అటువంటిది ఈ నోట్ లో కనబడడం లేదు. ఇలాంటి పరిస్థితి ఉండే

చాలని, స్కూల్సులు

కావాలని, ప్రైమరీ స్కూల్స్ కావాలని తమ కోర్కెలను విన్నవించుకున్నా నెర వేర్చగలుగుతున్నామా అంటే లేదు. ఇక ఎడల్ట్ ఎడ్యుకేషన్ విషయములో It has become a department of inefficiency, corruption & malpractices. 1978-79 లో రు. 9 లక్షలు ఖర్చు పెట్టలేదు. మన స్టేట్ యొక్క ఫండ్స్ రు. 3 లక్షలలో రు. 9 లక్షలు ఖర్చు పెట్టలేదు. సూపర్ వైజర్స్ అప్పాయింటు మెంట్స్ చూడండి అందులో ఎన్నో టుఎంట్ ఇరెగ్యులారిటీస్ కనపడతాయి. ఇనెఫిషియన్సీ ఎంతవరకు ఉంది అంటే డిస్ట్రిక్టు ఎడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అప్పాయింటు చేయక మిగత డబ్బును ఏ ఇతర పనులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించకుండా ఉంది వారిని రికూల్ చేయక మాము ఈ శాఖను అంత అభివృద్ధి చేయలేక పోతున్నాము అట్లాగే సూపర్ వైజర్స్, అసిస్టెంటు పాపులేషన్ ఆఫీసర్స్ పోస్టులు ఎన్నో వేకెంట్‌గా ఉన్నాయి. ఇవన్నీ విచారణ చేసి దానిపై తగు చర్య తీసుకోవాలి. ఎడల్ట్ ఎడ్యుకేషన్ ఇది ఉపయుక్తంగా ఉండాలని చెప్పడం జరిగింది. దీని విషయములో విచారించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఎన్నో కంప్లయింట్సు పరిశీలించవలసినవి ఉన్నాయి. అన్నీ విచారణ చేసి తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ అభ్యుదయ ప్రాథమిక పాఠశాలలకు ప్రైవేటు నిధులు, తిరుపతి మొదలైన దేవాలయాలనుండి గాని ఏసే పీటికి ప్రయోజనం ఉంది. కాని అలాంటి నిధులు వస్తున్నాయా ? మన బడ్జెట్ ఎలోకేషన్స్‌నుండి ఇవ్వాలే తప్ప పీటికి ఇతర ఏ విధమైన నిధులు రావడంలేదు కాబట్టి, ఇది డైరెక్టరేటు క్రింద ఒక భాగంగా ఉంది కాబట్టి అభ్యుదయ పాఠశాల పట్టి మనం ఏం బోధించదలచుకొన్నామో అ బోధనే అన్ని పాఠశాలలోను బోధిస్తే బాగుంటుంది. దానికి వేరే సంస్థ ఉండవలసిన అవసరం లేదు, అనవసరమైన పేస్టేజ్ ఉండదు అన్నదే నా అభిప్రాయం. ఇకపోతే నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చి అండ్ ట్రైయినింగులో ప్రస్తుతం 11 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, కాబట్టి వాటిని భర్తీ చేయడానికి త్వర చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నాను. ఇది చాలా పెద్ద సంస్థ దీనిని ఇంకా అభివృద్ధి పరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పోతే దానికి స్వంత ప్రింటింగ్ ప్రెస్ కూడా లేదు కాబట్టి అది కూడా ప్రొవైడ్ చేయాలని కోరుతున్నాను ఎందుకంటే పుస్తకాలు అచ్చు వేయాలంటే ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. ఇక హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఒకేషనల్ కోర్సెస్‌కు తగినన్ని వంటి నిధులు, వసతులూ లేక నామమాత్రంగా వుండడంవల్ల విమర్శకు గురికావడం జరుగుతున్నది. ఏ.పి. ఎడ్యుకేషన్ బిల్లు తప్పకుండా నెక్స్ట్ సెషన్‌లో వస్తుందని చెప్పారు, దానిని త్వరగా తీసుకువచ్చి ఇంకా కృషి చేయాలని కోరుతున్నాను

ఎడ్యుకేషన్ అనేది ఇప్పుడు కంకరెంట్ సబ్జక్ట్ అయింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసి సెంట్రల్ ఎనాక్ట్‌మెంట్ గనుక చేసినట్లయితే కొన్ని కార్యక్రమాలు కేంద్రంపైనెట్టి అక్కడినుంచి ఎక్కువనిధులు తీసుకురావడానికి అవకాశం

వుంటుంది, ముఖ్యంగా ప్రాథమిక విద్యకోసం అధికనిధులకోసం వాళ్ళు పెట్టి డిమాండు చేయవలసిన అవసరం ఉంది. ఇక ఉర్దూ అకాడమీలో ప్రింటింగ్ ప్రెస్ విషయంలో విమర్శ కూడా వుంది కాబట్టి ప్రింటింగ్ ప్రెస్ నిమిత్తం లక్షలు కేటాయిస్తే బాగుంటుంది. అంతేకాకుండా ఉర్దూ ఉపాధ్యాయులను నియమించి, ఇప్పుడు సర్వీస్‌లో ఉన్న ఉర్దూ ఉపాధ్యాయులకు ప్రొమోషన్ కోసం తగిన పోస్టులు కల్పించవలసిన అవసరం కూడా ఉంది డైరెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఉర్దూ సెల్ అవసరాలు కూడా తీర్చవలసిన అవసరం ఉంది. ఇక టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయంతీసుకొంటే ప్రతిగా టెక్నికల్ హైస్కూల్స్ ఏర్పాటుచేయవలసిన అవసరం ఈనాడు ఉంది. ఈశ్వరీబాయి కమిటీ రిపోర్టు ఆధారంగా ఈనాడు వీటిని మార్చే ప్రయత్నం కొంతవరకు జరుగుతున్నది. అయితే వాటిని తిరిగి రివ్యూచేసి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయం కూడా చూడాలి ఇ హిందీ ఉపాధ్యాయుల పోస్టులు 50 పర్సెంట్ సర్దుబాటై పోస్తాయి ఇప్పు మాకు చాలా హిందీ ఉపాధ్యాయులపోస్టులు కావలసివుంది. కాబట్టి కేంద్రంపై పట్టుదల చేసి వాటిని శాంక్షన్ చేయించుకోవలసిన అవసరం ఉంది ఇక ఆర్థిక వనరులను పెంచుకొనడానికి నా సలహా వీమిటంటే బడ్జెట్‌లో కేపిటల్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువగా తెచ్చుకొనడానికి కృషిచేయడమే కాకుండా పాఠశాలల భవనాలు నిర్మించడానికి రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్‌కు కేటాయించిన డబ్బునుండి 20 శాతం అయినా ఇచ్చేట్లు కేంద్రాన్ని అంగీకరింపజేస్తే బాగుంటుంది. అడల్ట్ ఎడ్యుకేషన్ విషయంలో కొంత డబ్బు దుర్వినియోగమైంది. అడల్ట్ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్‌లకు, హిందీ టీచర్స్ పోస్టులకు ఇంకా ఎక్కువ స్కీమ్సుకు కూడా కేంద్రంతో చర్చించి అధనంగా నిధులు తెచ్చుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషనల్ సెస్ ఇండస్ట్రీస్‌పై వేసే డబ్బును వినియోగించుకోవాలని చెప్పారు. ఆ ప్రతిపాదన కూడా వాస్తవ రూపం ధరించేటట్లు చూడవలసిన అవసరం ఉందని చెపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. ఆర్ముగం:—అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన దానిని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలుచుకొన్నాము. పాఠ్య పుస్తకాల విషయంలో గౌరవ సభ్యులు అనేక విషయాలను మంత్రిగారి దృష్టికి తెచ్చారు. మన రాష్ట్రంలో తమిళం, కన్నడం మాట్లాడే మైనారిటీ వర్గాలవారు ఉన్నారు. వారికి ఆయా భాషల పుస్తకాలు లేవందువల్ల పరీక్షా సమయాల్లో ఇబ్బందులకు గురి అయి, ఉపాధ్యాయులు చెప్పిన నోట్స్‌పైనే ఆధారపడడం మూలంగా పరీక్షలలో ఎక్కువ మార్కులు తెచ్చుకోలేకపోతున్నారు. తత్ఫలితంగా వారు పై చదువులు చదవాలంటే అడ్మిషన్లు పొందలేకపోతున్నారు. ఈ బుక్స్ విషయంలో మంత్రిగారికి ఎన్నో రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. వారు ఈ కాపు సభలో నాకు హామీకూడా ఇచ్చారు. కాని ఇంతవరకు తమిళ బుక్స్‌గాని, ఇతర బాస్—తెలుగేతర టెక్స్ట్ బుక్స్‌గాని ప్రింట్‌చేయబడకపోవడం చాలా విచారకరం. చిత్తూరు జిల్లాలో చాలామంది తమిళ ప్రజలు ఉన్నారు. ప్రతిసంవత్సరం [illegible]

నుండి కాలేజీ స్థాయివరకు అనేకమంది తమిళ విద్యార్థులు ఉన్నారు కాబట్టి తమిళం తదితర భాషల టెక్స్ట్ బుక్ కొరత వెంటనే తీర్చాలని కోరుతున్నాను. ఇకపోతే ప్రాథమిక విద్యకు సంబంధించి అందరూ చాలా చెప్పారు. 5వ తరగతి వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్ కోసం ఒక చట్టం చేస్తే తప్ప నిరక్షరాస్యత పోదు. అవసరమైతే పిల్లలను బడికి పంపని తల్లిదండ్రులమీద క్రిమినల్ కేసు వంటివి పెట్టే పరిస్థితి వస్తేతప్ప ఈ దుష్టచక్రంలోని తురాస్యపోదు. ఎందుకంటే ఒక్క ప్రక్క మనం అడల్ట్ ఎడ్యుకేషన్ అని చెపుతున్నాం, మరో ప్రక్క పిల్లలు ఇదేవిధంగా స్కూళ్ళకు పోకుండా ఉంటే ఈ అడల్ట్ ఎడ్యుకేషన్ అనేది ఇక ఎల్లకాలం ఉడవనివస్తుందని మనవిచేస్తున్నాను. అందువల్ల 5 వ తరగతి వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఇకపోతే హరిజన, గిరిజన తదితర బలహీన వర్గాల విషయంలో తగినన్ని హాస్టళ్ళు పెట్టి, ఇతర సదుపాయాలనుకూడా కలిగించి వారికి 10వ తరగతి వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెడితే తప్పలాభం లేదు. బి.సి. వారు కొంతవరకు తమకు కల్పించిన విద్యా సదుపాయాలను వినియోగించుకొంటున్నారు కాని హరిజనుల విషయంలో అంతగా జరగడం లేదు. కాబట్టి వారి విషయంలో పరిణతి కృషిచేయాలి. ఈ విధంగా తరతరాలుగా విద్యారంగంలో హీనంగా ఉండడం వల్ల వారు దుర్బలులై అనేక రకాలుగా బాధలకు గురి అవుతున్నారు. చదువుకున్నవాడైతే ఉద్యోగం లేకపోయినా కూడా కనీసం సమాజంలో మానవుడు ఎలా బ్రతకాలన్నది తెలుస్తుంది కాబట్టి వారి విషయంలో 10వ తరగతి వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్ అవసరమని మనవిచేస్తున్నాను. ఇది పోతే రిజర్వేషన్ల సంగతి తీసుకొంటే 14-19వ సవరణలో రాజ్యాంగంలో వారికి ఆ సదుపాయం కల్పించారు కాని ఈరోజు కనీసం ప్రాథమిక పాఠశాల చదువైనా వారు చదవుకోలేదు. అగుపాటు 10, 15 సంవత్సరాల తరువాతగాని వారికి పూర్తిగా సదుపాయాలు కల్పించలేరు. అందువల్ల గత 10 సంవత్సరాలుగా ముఖ్యంగా ఎమర్జెన్సీ తరువాతనుండే ఎక్కువగా పాటించడం జరుగుతున్నది. ఇప్పుడిప్పుడే మాకు పై చదువులు చదువుకొనే అవకాశం, సాంకేతిక రంగాలు మొదలైన వాటిలో ప్రవేశించే అవకాశం, కలుగుతున్నది కాబట్టి వాటిలో మాకు ఇంకా ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇప్పుడు మాకు జిల్లాకు ఒక హాస్టలు ఉంది, కాబట్టి హాస్టల్సును ఇంక్రీజ్ చేయడమే కాకుండా స్కాలర్ షిప్స్‌కుగాని, బుక్స్‌కు గాని ఇంకా ఎక్కువ డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక హిందీ విషయమై ఒక మాట చెప్పదలచుకొన్నాను. హిందీకి మన రాష్ట్రంలో ప్రాముఖ్యస్థానం ఇచ్చినప్పుడు 1వ తరగతి నుంచి హిందీని ఎందుకు ప్రవేశపెట్టకూడదో నాకు అర్థంకావడంలేదు. సమితి స్థాయిలో ఉన్న ప్రైమరీ స్కూల్సులో 1, 2 చోట్ల తప్ప వేరే చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో హిందీ పండిట్స్ లేరు. విద్యార్థులు 7వ తరగతి వరకు హిందీ నేర్చుకోకుండా కేవలం హైస్కూల్ స్థాయిలో 3 సంవత్సరాలలో ప్రత్యేకంగా హిందిని నేర్చుకొంటారు. హిందీలో ఫిఫ్త్ ఫారం ఎగ్జామ్స్

కాని ఈనాడు విద్యార్థులు హిందీలో 10 మార్కులు కూడా తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి [illegible] స్కూల్సులోనూ, ప్రభుత్వ స్కూల్సులోనూ హిందీ పండితు[illegible] నియమించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో మరో విషయమును చేర్చ[illegible] చిత్తూరు లాంటి జిల్లాలో ఇంతవరకు వుమెన్స్ డిగ్రీ కాలేజీ లేదు. [illegible] చిత్తూరు జిల్లాలోవుమెన్స్ డిగ్రీ కాలేజీ [illegible] పోస్ట్ గ్రాడ్యుయేట్స్ సెంటర్స్ [illegible] కార్యక్రమాలు ఉన్నాయి కాని మాతృభాషలో మాత్రం లేదు. [illegible] అనేకమంది విద్యార్థులకు పీజీ కోర్సెస్‌లో సీట్లు దొరకనందువల్ల వారు మధ్య ప్రదేశ్, యు.పి. కర్ణాటక మొదలైన రాష్ట్రాలకు వెళ్లి చదువుకొంటున్నారు. కాబట్టి మాతృభాషలో పీజీ సెంటర్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఈ విషయమై [illegible] సభ్యులు భాషా సభలో ప్రస్తావించినప్పుడు మంత్రిగారు మనకు మరియన్ కళాశాల చిత్తూరు ఈ రెండుచోట్ల ఏర్పాటుచేస్తామన్నారు. కాని కొంతమంది దానిని వేరే విధంగా భావించి చిత్తూరులో కాదు, మద్రాసులో ఏర్పాటు చేస్తున్నారు. అప్పుడే విద్యార్థులు గొడవలు చేసారు. నా వద్దనుకూడా కొంతమంది విద్యార్థులు ఈవిషయంలో గొడవచేస్తున్నారు. కాబట్టి రేపువచ్చే బడ్జెట్ సమావేశంలో పీజీ సెంటర్ను ప్రారంభించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇకపోతే యూనివర్సిటీ సిండికేట్‌లో హరిజనులకు కూడా ప్రాతినిధ్యం కల్పించారు. కాని ఇప్పుడు ఉన్న వాము వేపవ్ వద్దకి కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపి పంపినందుకు ఎన్నికైతే బాగుంటుంది. ఎందుకంటే ఈ భాషా సభలో ఉండే ఎమ్.ఎల్.ఎ.ను వామినేట్ చేసారు. మేము ఇక్కడ సభ్యులుగా ఉన్నాం కాబట్టి ఇక్కడి విషయాలు ఏమైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తేగలుగుతాము బయట విద్యా రంగంలో పని చేసే రిటైరైన ఆఫీసర్లు, రిటైరైన ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లు మొదలైన అనుభవంకలవారు ఎంతో మంది ఉన్నారు. ఎలిమెంటరీ స్కూల్సుకే యూనివర్సిటీ స్థాయిలో వాళ్లసేవలను ఉపయోగించుకొనడానికి అవకాశం వుంటుంది, కాబట్టి ఎన్నికలు పెట్టి రిజర్వుడు స్థానంలో హరిజనుడుకూడా వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను ఇకపోతే అడల్ట్ ఎడ్యుకేషన్ కొరకు కన్నడ, ఉర్దూ భాషలవారికి స్కూల్సుపెట్టారు కాని తమిళులలకు మాత్రం మంత్రిగారు ఆ అవకాశం కల్పించలేదు. మేము చిత్తూరు బార్డర్‌లో ఉన్నాం కాబట్టి నా [illegible] నిస్టీట్యూషన్స్‌లో తమిళులు చాలా మంది ఉన్నారు. అందువల్ల తమిళులకు కూడా ఆడల్ట్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పెట్టాలని మనవిచేసూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సభాపతి గారికి నమస్కరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Chairman:—Now we will continue discussion on Non-official Resolutions.

Non-official Business

Non-official Resolutions

Re: Need for Legislation Regarding trial and taking action against those who misappropriate public funds.

3-00 p. m.

(discussion continued)

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, పోయినసారి ఈ సభావేశంలో శ్రీ ఎర్రిస్వామిరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పాను. ఆ తీర్మానాన్ని మరం చాలా జాగ్రత్తగా అన్ని కోణాలనుంచి పరిశీలించవలసిన అవసరం ఉందనికూడా చెప్పాను. పైగా ఈ తీర్మానం ఇదివరకు 1960 మార్చి 27 వ తేదీనాడు శాసనసభకు సమర్పించబడిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో చేసిన సిఫార్సులకు అనుగుణంగా ఉంది. వాటిని అమలు జరపమని కోరేవిధంగా ఈ తీర్మానం ఉంది. అవినీతిని నివారించడానికి ఈరకంగా సమగ్రమైన చట్టం ఎందుకు తేవలసి ఉందో చానికి నేను 2, 3 విషయాలు మీ దృష్టికి తెస్తాను ఇప్పుడు ఉన్న చట్టంలో కొన్ని రకాల అధికారాలు ఉన్నప్పటికీ కూడా వీళ్ళు వదిలిపెడుతున్నారు. ఉదాహరణకు ఒక విషయం చెపుతాను ఇప్పుడు "రైల్వే స్టోర్స్ అన్‌లాఫుల్ పొసెషన్ ఆర్డినెన్స్, 1944" ఉంది. 1944 లో చేసిన ఈ ఆర్డినెన్సులోని మూడవ సెక్షన్ ఈ విధంగా ఉంది. "The Railway Stores Unlawful Possession Ordinance:—Whoever is found or is proved to have been in possession of any railway article in the railway stores shall.....unless he proves that the article came into his possession lawfully, be punishable with imprisonment for a term of five years or fine or both....." ఈ సెక్షన్ ప్రకారంగా నేరస్థుడికి సంబంధించిన ఆస్థులను స్వాధీనం చేసుకోవచ్చు. అంటే వాని ఆస్థిని స్వాధీన చేసుకొనే అధికారమూ, అతనికి 5 సంవత్సరాలపాటు శిక్షవేసే అధికారమూకూడా దీని ప్రకారం ఉంది. అయితే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే మన రాష్ట్రంలో ఉన్న అధికారులు అనేక రకాల కుంటి సాకులతో వీటిని అమలుజరపడంలేదు. అయితే శ్రీ అయ్యపురెడ్డిగారి అధ్యక్షతన పర్వడిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీవారు శ్రీ గున్నార్ మిర్డాల్ ప్రాచ్య ఏషియన్ డ్రామాలోని "కరప్షన్ అండ్ ఇట్స్ కాజ్స్ అండ్ ఎఫెక్ట్స్" అన్న చాప్టర్‌లో చాలా రిలవెంట్‌గాఉన్న చాలాచోట్ల 11 పేరాలు చెప్పారు. వాటిలోని సారాంశం ఒకటే. ఆసియా దేశాలలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులలోనూ పైనుంచి కిందివరకూ అందరిలోకి ఈ లంచగొండితనం అనేది నరనరానికీ, వెంట్రుక వెంట్రుకకూ ప్రాకిపోయిందనేది దీని సారాంశం. దీనిని తొలగించడానికి ఉపన్యాసాలు చెంచుతుంటారు, విచారణా కమిటీలు వేస్తుంటారు. ఉపన్యాసాలు చేసినా, ఎన్ని విచారణ కమిటీలు వేసినా లంచగొండితనం

ఇంకా ఎక్కువవుతోంది. ఉపన్యాసాలు ఎన్ని ఎక్కువ ఇస్తే లంచం [illegible] అంత ఎక్కువవుతోంది, ఎన్ని విచారణ కమిటీలు వేస్తే [illegible] ఎక్కువవుతోంది. కాని నేరస్థులు మాత్రం [illegible] యొక్క అబ్జర్వేషన్. దానిని [illegible] ము ఖ్య ము గా అయ్యపురెడ్డిగారు చా లా పరిశీలనం [illegible]

చైర్మన్ :—లోక్‌పాల్ బిల్లు వస్తుంది కదా.

శ్రీ యం. ఓంకార్ :—ఏమి వస్తుందో పరిస్థితి నాకు [illegible] చెప్పమనండి. అందువల్ల [illegible] రకంగా పర్సిం [illegible] తయారైంది మన భారతదేశంలోని [illegible] ఇక్కడ ఒక ప్రశ్న వచ్చింది. నల్లగొండ [illegible] అధికారులు గ్రామాల వద్దనుండి సుమారు 11, 12 లక్షల రూపాయలు డిపెండెంట్ల పేరుతో వసూలు చేసి తమ భార్యల పేర, తమ్ముళ్ల పేర్ల, బంధువుల పేరా దాచుకున్నారు. లక్షలు లక్షలు యీ విధంగా దోచుకుంటుంటే మీరేమి శిక్ష వేస్తున్నారు? రెండు మూడు ఇంక్రిమెంట్లు ఆపేస్తారు, 15 రూ. లో 20 రూ లో ఉంటుంది అంటే – 11 లక్షలు తిన్న వాడికి మీరు 15 రూ.లు జరిమానా వేస్తున్నారన్న మాట. ఇదీ మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్య, మీరు యీ రకంగా చేస్తే దొంగలు అంతాలు మానరు. లక్షల రూ.లు తిన్నవారికి పదిహేను రూ.లు జరిమానా అంటే ఎవరు మానుతారు? పోచంపాడు ప్రాజెక్టు వద్ద – ఇదివరకు జగిత్యాలలో చేసిన ఎ. ఇ, యస్. ఇ. లు అనేక అవకతవకలు చేశారు కె. రామానందారావు, ఎ. లక్ష్మణ స్వామి – ఎ. ఇ, యస్. ఇ – అక్కడ కొన్ని కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లుతో మిలాఖత్ అయి, ప్రాజెక్టు ఫండు దుర్వినియోగం చేశారు. వారిని అక్కడ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ తర్వాత ఏం జరిగింది? జగిత్యాలలో ఉన్న కాంట్రాక్టరుగారు శ్రీశైలం ప్రాజెక్టుకు వెళ్ళారు. అక్కడకు వెళ్ళిన తరువాత చేసిన పని ఏమిటి చూ – శ్రీశైలం యొక్క ఆల్రోచ్ కెనాల్ ఎక్సిటేషన్ – 8 కోట్ల 80 లక్షలయితే వారు వచ్చి – ఆ పని మొత్తం లేదు, గట్టిగా వున్నవని అబద్దాలు ప్రూవ్ చేసి, 7 కోట్ల 50 లక్షలకు రివైజ్ చేశారు. 8 కోట్ల 80 లక్షలకు కావలసిన పని 7 కోట్ల 50 లక్షలకు రివైజ్ చేశారు. అంటే 4 కోట్లకు పైగా పెంచారు జగిత్యాలాయన ఎన్ని కోట్లు తిన్నాడో మనకు తెలియదు గాని, యిక్కడ మాత్రం 4 కోట్లు అదనంగా పెరిగింది; ఈ రోజు అది ప్రభుత్వంలో పెండింగుగా వుంది. ఎవరూ అది చేసో మాసో శాంక్షన్ అయినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఈ విధంగా ప్రాజెక్టు విభాగం ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కలిసి తింటుంటే యిక వారికి ఎవరి భయం ఉంటుంది? చర్య తీసుకునేదెవరు? ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో జనవరి 17 వ తేదీన చాలా ప్రముఖంగా ప్రకటించినప్పటికి, యీ రోజువరకు ఏ చర్య మెంటుకు సీమ కుట్టినట్లుగా కూడా లేదు. అలాగే ఇంకొక ఉదాహరణ కూడా వున్నది.

సరూర్ నగర్ - ఇక్కడ ఇందిరాగాంధీ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఒకటి వున్నది. అది కొత్తగాంనగర్, హైదరాబాదులో ఉన్నది. దానిలో పదకొండున్నర లక్షల మిస్‌ప్రాపియేషన్ జరిగింది నష్టపడిన కుటుంబాలలో హైకోర్టు జడ్జీల కుటుంబాలు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ కుటుంబం కూడా వున్నాయి వీరిని కూడా మోసం చేశారని చెప్పాము. ఇందులో కొన్ని ఉదంతాలు కూడా ఉన్నాయి. రూ. 8,400 లకు కొన్న ఒక భూమిని రూ. 1,400 లకు కొన్నట్లు చెప్పారు. రూ. 7,100 లకు కొన్న భూమిని 54 వేల రూ లకు కొన్నట్లుగా చెప్పారు. రూ. 7 500 లకు కొన్న ఒక భూమిని 58 వేల రూ.లకు కొన్నట్లుగా చెప్పారు. రూ. 8,600 లకు కొన్న మరొక భూమిని 68 వేల రూ లకు కొన్నట్లుగా చెప్పారు. రూ. 18,600 లకు కొన్న భూమిని రూ. 91,860 లకు కొన్నామన్నారు. పదివేల రూ.లకు కొన్న భూమిని 68 వేల రూ.లకు కొన్నామన్నారు. రూ. 9,810 లకు కొన్న భూమిని రూ. 59,850 లకు కొన్నామన్నారు ఇట్లా 55 వేల రూ.లకు కొన్న ఇళ్ల స్థలాలను రూ. 4,81,110 లకు ధర చేసి, యీ సొసైటీ డబ్బును మింగారు. ఎవరు ఇట్లా చేసింది? ఎవరో కాదు చేసింది ఈ సొసైటీని 6-1-67 న తారీకు నాడు పన్నెండు మందితో ఏర్పాటయింది. అందులో నుంచి తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులు. ఆ తొమ్మిదిమంది ఎవరు? (శ్రీ టి. వ్యయగ్రీవాచారి - అధ్యక్షుడు; సర్దార్ గురుముఖ్ సింగ్ - వైస్ ప్రెసిడెంట్ : కె. ఇంద్రారెడ్డి - అసిస్టెంట్ సెక్రెటరీ ; కె. ప్రసాదరావు - సెక్రెటరీ ; జి. నారాయణరావు - ట్రెజరర్; డి. అమృతరావు - మెంబర్ ; ఈశ్వరశాస్త్రి - మెంబర్ , వెంకటార్య - మెంబరు ; రామాచారి - మెంబరు ; అంతా తన పి. ఎ. లు. లేకపోతే బంధువులు, ఆనుంగు మిత్రులు. పన్నెండుమందితో సొసైటీ, తొమ్మిది మందితో కార్యవర్గం. వీరు చేసిన బిజినెస్ యిది. దీని గురించి '69' లోనే విచారణ జరిపితే, ఇప్పటికి పన్నెండు మంది విచారణ అధికారులు మారిపోయారు పన్నెండు మంది తర్వాత, యీ రోజు వరకూ ఆ విచారణకు తలా లేదు, తోకా లేదు. పాపం, యీ విచారణ కమిటీ ముందు సాక్ష్యం చెప్పడానికి పిలువబడిన వ్యక్తులలో నగం మంది చనిపోయారు, మునలివారై పోయి. మిగిలిన నగం మంది గురించి ఆలోచించే వాధుడే లేడు.

(కోరం బెల్)

అధ్యక్షా, ఈ సమస్య గురించి ఎవరికి ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ చూడడం లేదు. ముఖ్యమంత్రిగారికి చెబితే ఆయన పట్టించుకోరు. సహకార సంఘాల మంత్రిగారికి చెబితే. ఆయనా పట్టించుకోరు. అధికారులు రిపోర్టు ఇస్తారు, మంత్రులు తొక్కిపడతారు. ఈ విధంగా మంత్రులలోనే అవినీతి పెరిగి, లంచ గొండితనం పెరిగిన తరువాత, మంత్రులు తమ తప్పులను కాపాడుకోవడానికి కాబినెట్ మొత్తం మూనుకుంటుంటే యింక దీనిని విచారించేది ఎవరు? దీనిని

దీనిని అరికట్టేది ఎవరు? ఈరోజున అధికారుల బహిరంగంగా అంటున్నారు మేము తిన్నాం, తిన్నాం అంటారు; మేమేమి తిన్నాం; మ్రగ్గు తినే దానిలో ఒ నయాపైసా వరకు మేము తిన లేదు – అంటున్నాం. ఎలానా వాడు ఇంత అంచం తిన్నాడని మంత్రికి వచ్చి చెప్పుకుంటే–ఇదంతా పొలిటికల్ స్టంట్ అంటారు. ఉదాహరణకు – వరంగల్లు జిల్లా, ములుగు కోయగూడెంకు పంబంధించిన వ్యవహారాలు గన్నవర అతను తిన్నాడని రుజువైంది, మీ అధికారులు విచారణ చేశారు – అతనిపై చర్య తీసుకోమంటే, మన రెవిన్యూ మినిస్టర్ జనార్ధన రెడ్డిగారు అంటారూ – మీ వరంగల్లు అంతా పొలిటికల్ అయిపోయిందయ్యా – అని. అంచాలలో ఏమి పొలిటికల్ వుంది? వాడు తిన లేదా? విచారణ జరిపించండి. జనార్ధనరెడ్డిగారి మనస్తత్వం – అంచగొండి అధికారులను శిక్షించడానికి వారికి ఇష్టం లేదు. అటువంటప్పుడు మినిస్టర్ జనార్ధనరెడ్డిగారి మనస్తత్వాన్ని మేము ఏమని అర్థం చేసుకోవాలి? కొంతమంది నిజాయితీపరులైన ఉన్నతాధికారులు లేమంటున్నారంటే ఏమి చెయ్యమంటారు మమ్మల్ని; మేము ఏమీ తినకుండా తీసుకుంటే, మంత్రులు అవుతున్నారు – అని. మంత్రులే యీ విధంగా తయారైన తరువాత దేశం ఏమి బాగుపడుతుంది? మేమేమి చేస్తాం అని వారంటున్నారు. ఇవన్నీ చాలా సీరియస్ విషయాలు అంచగొండితనం అనేది ఈ సమాజంలో నరనరానికీ ప్రాకిపోయింది. దీనికి ప్రధాన బాధ్యులు అధికారంలో వున్న పార్టీవారే. ఈ రాజకీయ నాయకులు వారి క్రింద వున్న నిరంకుశ అధికారులను అని రకాలా ప్రోత్సహిస్తున్నారు; కాపాడుతున్నారు. అవే, దీనికి వారు చూపించే సాకులు ఏమిటంటే – చట్టాలు సక్రమంగా లేవు; శిక్షించే అధికారం లేదు – అని వారు తినవచ్చునట, తిండానికి చట్టం వున్నదట, తిన్నవాడికి శిక్షించే చట్టం లేదట. తిని, కూడకట్టుకున్న డబ్బును బేరర్ బాండ్స్‌లో బ్లాక్ మనీని వైట్ మనీ చేసుకోవచ్చునట. మీకు యీ డబ్బు ఎక్కడినుంచి వచ్చింది? మీకు వస్తే ఆదాయమెంత? నీ బ్రతుకెంత? యీ డబ్బు ప్రభుత్వం డబ్బు, యీ డబ్బు ప్రజల డబ్బు. అందువల్ల నిన్ను జైల్లో పెడతాం, నిన్ను శిక్షిస్తాం, నిన్ను ఉరితీస్తాం – అని ఏ అధికారి నోటినుంచి, ఏ మంత్రి నోటి నుంచీ రాదేం? బ్లాక్‌మనీని వైట్ మనీ చేసుకోడానికే యీ బేరర్ బాండ్స్ స్కీము ప్రవేశపెట్టారంటే అర్థమవుతోంది అంచాలు తీసుకుని ఎన్ని కోట్లు సంపాదించినా ఎన్ని కోట్లు మాయబేరం చేసి, దొంగ వ్యాపారం చేసి సంపాదించినా వాడిని ముట్టుకునేవాడు లేడు. అంతే కాదు, ఎంత డబ్బు సంపాదిస్తే అంత గవర్నమెంట్ పెరుగుతుంది; అని భావిస్తున్నారే తప్ప, శిక్ష పడుతుందని ఆలోచించడం లేదు. దీనికి సంబంధించి చట్టాలు సరిగా లేవనడం మాత్రం కేవలం ఒక సాకు, వున్న చట్టాలను వినియోగించి మీరు మనిషే యీ అంచగొండి విధానాన్ని [illegible] ప్రధానంగా [illegible]

: పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి చైర్మన్‌గా వుండిన అయ్యపురెడ్డిగారు–తనకు వున్న మేధాశక్తితో, ని పన్న విశేషానుభవంతో అనేక రకాలుగా పరిశీలించి, ఎన్నో కొన్ని సూచనలు చేశారు నేరస్థులను కఠినంగా శిక్షించడానికి వీలు వుండాలి అన్నారు వారు చేసిన రికమెండేషన్స్ సారాంశం అదే

"The Committee also recommends the following measures against recurrence of misappropriations and misapplication of public funds and stores.— The procedure in the Andhra Pradesh Financial Code should be scrupulously followed".

The heads of offices and higher officers should check the accounts as frequently as possible in order to see that their subordinates do not commit fraud, misappropriations or any other irregularities The fact that a Government servant has been misled or deceived by a subordinate will in no way mitigate his personal responsibility, since every Government servant should be familiar with the financial rules and exercise a strict and close control over his subordinates in regard to use of public funds and maintenance of proper accounts.

As large sums of advances drawn on Abstract Contingent Bills are pending clearance for want of detailed contingent bills, which give rise to misappropriations and misappropriation of Government funds the facility for drawal of such advances should be restricted in future to really necessary and emergent occasions, such as cyclone and drought relief, etc. Besides obtaining adequate securities, the custody of stores should be entrusted to appropriate levels of officers depending on the value of stores held;

The verification of stores should be entrusted to stock verifiers who are independent of the agency executing the works under control of the Finance or other Administrative Department of Government, so that he will be able to verify the stores properly and initiate action for the shortages noticed.

The Committee, therefore, recommends a special enactment which will be self-contained with regard to detection, investigation, enquiry, trial and imposition of various liabilities and appropriate punishments. The Act shall contain special rules of evidence with regard to burden of proof admissibility of documents, admissibility of statements of courts used and admissibility of affidavits

It shall also provide for presumption to be drawn against persons concerned with the transaction where misappropriation or loss is established. The special enactment may also provide that prior signed statements given by persons before the enquiring or investigating officer shall be admissible as evidence. It shall also provide for selecting the appropriate person for conducting the preliminary enquiry or investigation and for filing of the report or charge-sheet before the appropriate forum. It shall also provide with regard to the personnel who shall act as the Presiding Officer and the procedure to be adopted by the Presiding Officer in conducting the enquiry or trial and shall also provide for search, seizure, arrest and confiscation and execution of the sentences or punishments passed by it. It may provides for only one appeal to the aggrieved person against an order passed under the special enactment. The corresponding provisions in enactments like Sea Customs Act, Unlawful Possession of the Railways Act, Prevention of Corruption Act may usefully be adopted, subject to such modifications as may be necessary. In a sense this special enactment must plug all the present loop-holes and the special forum created thereunder will be a bulwork of the public funds. ఆ రకమైన డేటాను స్థూలంగా ఇచ్చి. వాటిని ఆధారంగా చేసుకుని సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తిని కోరుకున్నాను.

శ్రీ శ్రీనివాసరావు:—అధ్యక్షా, యాంటీ-కరప్షన్ యాక్టు వంటి వేరున్న చట్టాలు కాని లోక్ ఆయుక్త వంటి మన ఇంటర్‌డూప్ చేసిన విల్లు కాని ఏమైనప్పటికీ వాటిలో కొంత లిమిటేషన్ అనేది ఉంటుంది. ఇలాంటి అక్రమ నేరాలకు చాలా కాలం తరువాత పైట పడే నేరాలను ఎట్లా విచారించాలి, తగు చర్య ఎట్లా తీసుకోవాలి అనే దానిపై అయ్యవు రెడ్డి గారు పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు పరిశీలన చేసి కొన్ని సూచనలు చేసారు. చాలా ప్రక్రమమైన సూచనలు కౌన్సిల్‌లో దీనిని తీర్మాన రూపంలో ఆమోదించడం జరిగింది. అక్కడ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇలాంటి వేళాకోళం కూడా ఇప్పుడున్న చట్టాలే పరిపోతాయని వాదించవచ్చును కాని సరిపోదు. ఉన్న చట్టాలలోనైనా ఈ ప్రొవిజన్స్ ఇమిడి వేసే అవకాశం ఉంటుంది. అంచగొండి తనానికి వ్యతిరేకంగా కంకణం కట్టుకున్న ఈ ప్రభుత్వం ఎటువంటి కఠినమైన చర్యలనైనా అందుకుని త్వరం తీసుకుంటామని చెప్పిన ఈ ప్రభుత్వం కౌన్సిలులో కూడా ఇటువంటి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు కనుక ఇక్కడ కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుందని సూచిస్తూ వెలువ తీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:—అధ్యక్షా, ఈ అవధికార తీర్మానంపై ఇంతకు ముందు మిత్రులు ఓంకార్ గారు మాట్లాడారు. పోగడ అయ్యవు రెడ్డిగారు వివిధ చైర్మన్‌గా ఉంటూ చాలా కూలంకషంగా ఓర్పుతో కమిటీ ముందు

పెట్టిన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి చక్కటి రిక మెండేషన్లు చేసారు. ఆ కమిటీ వారు తీసుకున్న పెయిన్స్‌కు నేను అభినందన [illegible] వున్నాను.. వారు చేసిన రిక మెండేషన్లు తప్ప నిసరిగా అమలు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను ఇంకార్ గాడ చెప్పిన అనేక విషయాలను నేను పునశ్చరణ చేయదలచుకోలేదు కాని వాటికి అదనంగా కొంచెం చెబుతాను. ఈ నాటి పరిస్థితులు చూస్తుంటే చాలా బాధ కలుగుతుంది. బ్రిటిషు వారు పరిపాలించే కాలంలో అమూల్యమైన గోదావరి, కృష్ణా జలాలు వృధాగా ఒక ప్రక్క సముద్రంలోనికి పోతూ మరొక ప్రక్క తీవ్రమైన ఆహా కాధకు, ఆకలి మంటలకు ప్రజలు గురి అవుతుంటే సర్ ఆర్థర్ కాటన్ కృష్ణా, గోదావరి నదులపై బరాజులు కట్టి భూములకు నీరు ఇస్తే రైతులు పంటలు పండిస్తారని వ్యవసాయ కార్మికులకు పని దొరుకుతుందని ప్రజలు ఆహా కాధకు గురి కావలసిన పని ఉండదని మూడవ వంతు ప్రజలు ఆకలి బాధకు మరణించడం మరొక మూడవ వంతు ప్రజలు వేరే ప్రాంతాలకు వలస పోవడం తప్పుతుందనే ఉద్దేశ్యంతో ఒక పథకాన్ని సర్ ఆర్థర్ కాటన్ తయారు చేశారు. ఆ రోజుల్లో బలమైన మిజినెస్ ఇండస్ట్రియల్ లాబీ వారు రైల్వే లైన్స్ వేస్తే ఎక్కువ లాభం ఉంటుందని ఆనకట్టలు ఎందుకు కట్టాలని వాదిస్తుంటే మనం పరిపాలించే ప్రజల సంక్షేమం కూడా చూడవలసిన బాధ్యత మనపై ఉందని ఆర్థికపరంగా చూచినప్పటికి పెట్టుబడిపెట్టి బరాజులు నిర్మాణం చేసిన తరువాత ఎంత ఉత్పత్తి పెరుగుతుందో, ఎంత ఆదాయం ప్రభుత్వానికి వస్తుందో రైల్వే లైన్స్ వేసిన దానికంటే ఎక్కువ ఆదాయం వస్తుందని అంకెల పూర్వకంగా కన్విన్స్ చేసి సర్ ఆర్థర్ కాటన్ ఆ బరాజులు నిర్మాణం కావించారు ఆ వేళ జరిగిన దానికి ఈరోజు జరుగుతున్న దానికి పోలిస్తే ఎట్లా ఉందో చూడండి, శ్రీశైలం డాం పగుళ్ళు పడ్డాయని విన్నాం 400-500 అడుగుల ఎత్తున కట్టిన ఆ డాం పగుళ్ళు దురదృష్టవశాత్తు పెరిగి పెద్దవైతే కృష్ణా నదీతీరం వెంబడి ఉన్న లక్షలాది ప్రజల ధనమానప్రాణములకు ఎటువంటి ప్రమాదం వాటిల్లుతుందేది ఊహించుకోలేని భయంకరమైన విషయం.

మనము వుంటున్న యింటి పైకప్పు ఏ క్షణములో కూలిపోతుందో చెప్పలేని పరిస్థితులు వున్నప్పుడు దానిలో మనము వుండగలమా అని అడుగుతున్నాను. ఇనుముతో సమానమైన బలము కల్గిన కాంక్రీట్ ఈ రోజున వచ్చింది. రీఇన్ ఫోర్స్‌డ్ కాంక్రీట్ వచ్చింది. అనేక రకాలైన కాంక్రీట్ వచ్చింది. ప్రపంచమంతా టెక్నాలాజికల్ డెవలప్‌మెంట్ అడ్వాన్స్ అవుతున్న ఈ రోజులలో పారంభోత్సవాలు చేయకముందే కొట్టుకుపోయిన చరిత్ర చూస్తున్నాము. చాలా దురదృష్టకర విషయం. బాధ్యత కల్గిన పెద్ద పెద్ద యింజనీర్లు వున్న సందర్భములో జరుగుతున్నాయి. రిపేర్ కావలసిన పెద్ద ఇంజనీర్లకు ఎక్స్‌టెన్షన్ యిచ్చిన పరిస్థితుల్లో లేదా లిజర్వాయరు దగ్గర మీటరు రూ. 18.50 అని నిర్ణయించిన కాస్టి రూ 20.50 [illegible]

1-30 p m

కంట్రాక్టర్లకు చెల్లించారని మనవిచేస్తున్నాను. విషయాలన్నీ సభా వాయకుడు ఎం ఆర్. పాయ్ కమిటీ ముందు [illegible] పెట్టాను. దుర్వ్యర్థమైన విషయము ఇరిగేషన్ విషయ [illegible] అందులో [illegible] వర్క్స్ పని చేయకుండానే డబ్బు తీసుకోవటమో [illegible] వుంది 1810 కోట్ల బడ్జెటులో 40 పెర్సంటు వేస్టేజ్ [illegible] 800 కోట్లు పోతుంది. అభివృద్ధి కార్యక్రమాలకు 25 పెర్సంటు కూడ ఆపై లబుల్ కాదు. కష్టపడి సంపాదించిన సొమ్ము ఎంత దుర్వినియోగమవుతున్నదో చెప్పడానికి వీలులేదు. బీడి ఆకుల మీద పన్ను వేస్తున్నారు ప్యాకింగ్ కి దారము కావాలి. దీనిమీద 8 పైసల టాక్స్ [illegible] చేస్తున్నారు 10 కోట్ల రూపాయల ఆదాయం దీనివల్ల వస్తున్నది. [illegible] చివరకు [illegible] పెసా పద్ధతి యోగము చేయాలి. ప్రొడక్టివ్ వర్క్స్ కి ఉపయోగపడితే సంతోషిస్తాము. 80 శాతము కూడ ప్రాజక్టులమీద పెట్టడ లేదు కొద్దిమంది దీనివల్ల బాగు పడుతున్నారు. తరువాత రిపైరై వెళ్ళిపోతారు. రాబోయే కాలములో ఎస్టిమేట్ పరిస్థితి ఏమిటనేది ఆలోచించాలి. [illegible] కాంపిటిషన్ మన జీవన విధానములో భాగము కాకముందే గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజున వున్న పరిస్థితులలో అయ్యపురెడ్డిగారు సూచించిన మండేషన్ వద్దని మార్చమని మనవి చేస్తున్నాను. అధికార పక్ష పక్ష్యులు కూడ ఎటువంటి రిజర్వేషన్స్ లేకుండా బలపరచాలని కోరుతున్నాను మిత్రులు శ్రీ శ్రీనివాస రావుగారు బలపరిచారు. వారిని అభినందిస్తున్నాను మిగతా సభ్యులు కూడ ఈ తీర్మానమును ఆమోదిస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—అయ్యపురెడ్డిగారి అధ్యక్షతన గల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎన్నోసార్లు సమావేశమై వివిధ మౌలికమైన విషయాలను పరిశీలించినది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు ఖర్చు చేయవలసిన బాధ్యతలను ప్రభుత్వము వివిధ శాఖల అధికారులకు అప్పగించినప్పుడు అధికారులు తమ బాధ్యతలను గుర్తించక బాధ్యతారాహిత్యముగా దురాశతో దురహంకార ముతో ధనవంతులు కావాలనే ఆకాంక్షతో, అయా శాఖ పరిస్థితులలో అక్రమాలకు పాల్పడినపుడు వాటిని ఆడిట్ పార్టీవారు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. మిస్ అప్రోప్రియేషన్, మిస్ అప్లికేషన్ కి సంబంధించిన కేసులు నమోదు అయిన తరువాత కోర్టులో ప్రభుత్వ పరముగా ప్రాసిక్యూషన్ చేసిన అధికారులు తమ బాధ్యతలు నిర్వహించి నిర్లక్ష్యము చేయడంవల్ల, వందిమందిలో ఇమ్మడక్కయి ఈ కేసులు కొట్టివేయడంవల్ల ప్రభుత్వ యంత్రాంగం మీద, అనినిశితపరులయిన ప్రజలమీద మనకు అధికారం లేకుండా పోయింది. అదుపుదప్పిన యంత్రాంగం చివరకు దేశాన్ని ఏ దారికి తీసుకుపోతుందో అనే భయము అయ్యపురెడ్డి గారికి కలిగి, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కేవలము [illegible] కమిటీగానే బాధ్యతలను నిర్వర్తించకుండా ఆ

కొత్త పంచాను అనుసరించడం అవసరమనే తలంపు కలిగి ఒక సబ్జెక్టు మీద ఒక రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చేత స్పెషల్ రిపోర్టును సబ్మిట్ చేయడం అవసరమనే అభిప్రాయం వారికి కలిగింది. ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన వివిధ డిపార్టుమెంట్స్ అధికారులను, అడ్వొకేట్ జనరల్‌ని పిలిచి వారి ఎవిడెన్స్ తీసుకొన్నారు. ఆ రోజుల్లో ఎదుగుతున్న ఈ విచారణలో నేను కూడ పి. ఎ. సి సభ్యునిగా సాక్షీభూతంగా వున్నాను. చాలా వివరణాత్మకమైన రిపోర్టును తయారు చేశారు. వారు ప్రభుత్వానికి రికమెండ్ చేసిన సిఫార్సులను ఈ రోజున అధికారపార్టీ వారమైన మేము తుచ తప్పకుండా ప్రభుత్వము అమలుపరచాలనే ఆకాంక్షతో వున్నాము వీటిని శాసనబద్ధం చేసి లంచం తీసుకొనే అధికారులపై కఠినమైన చర్యలు తీసుకొనేందుకు వీలుగా ఈరకమైన బిల్లు తెచ్చే ఉద్దేశం ప్రభుత్వానికివుంది కనుక ఓ కాంగ్రెస్ గారు ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అంజనేయులు :— అధ్యక్షా, ఈ రోజు లంచగొండితనము విధుల దుర్వినియోగము ప్రభుత్వ యంత్రాంగంలో బ్లడ్ కాన్సర్ మాదిరి పట్టుకొన్న వ్యాధి అని మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వ యంత్రాంగంలో వున్న అసిస్టెంట్స్, సూపర్ వైజర్స్ కాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కాని ఉద్యోగంలో చేరినప్పుడు వారి ఆస్తి ఎంత వారు రిటైరయ్యే వాటికి వారి ఆస్తి ఎంతో లెక్కలు వేస్తే వారెంత సంపాదించారో తెలుస్తుంది. ఈ రోజు సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బంజారాహిల్స్‌లో కట్టుకొన్న భవనాలు చూస్తే వారు ఎంత సంపాదించారో తెలుస్తుంది. ఎర్రయ్య రెడ్డిగారు తెచ్చిన ఈ తీర్మానం హర్షణీయమని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— అధ్యక్షా, దుర్వినియోగం అనే మాట ఈ రోజు వింటున్న మాట కాదు. ప్రతి రోజు ఏదో సందర్భంలో వస్తూ వున్నదే. ఉదయమే విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటులో జరిగిన దుర్వినియోగం గురించి ప్రశ్న వచ్చింది. గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చేటప్పుడు స్థంభాలు తెచ్చిన వారికి 500 నందలి రూపాయలు ఇచ్చినట్లుగా వ్రాసుకొని ఆ డబ్బును గ్రామస్థులనుండి వసూలు చేస్తున్నారు. తుంగతుర్తి ఐ. డి. వో. ప్రభుత్వ డబ్బు 15 వేలు తిన్నాడని సాక్ష్యాలతో సహా కలెక్టరు ఎదుట, జిల్లా పరిషత్ సెక్రటరీ ఎదుట రుజువు చేయించాము. అతనిపై ఏ చర్యా తీసుకోలేదు. ఎందుకు చర్య తీసుకోలేదని కలెక్టరును అడిగితే ట్రాన్స్‌ఫర్ చేశారు. రోడ్స్ అండ్ బిల్డింగ్ డిపార్టుమెంటులో డబ్బు తీసుకొని పని చేయటం బహిరంగ రహస్యం, బోర్డు పెట్టి మరీ తీసుకొంటున్నారు, హాస్టల్స్‌కు ఇచ్చేడబ్బును అక్కడివిద్యార్థులకు ఖర్చుపెట్టక అధికారులే స్వాహా చేస్తున్నారు. ఎంత వేదవాడు అయినా 100 రూపాయలు ఇస్తే తప్ప హాస్టల్‌లో సీట్లు దొరకటం లేదు. లంచం ఇచ్చిన వారి సీట్లుకే

దొరుకుతున్నాయి. ఇటువంటి చట్టంవల్ల వారిని అరికట్టవచ్చు. కనుక దానిని ప్రభుత్వము వారు ఆమోదించవలసిందిగా కోరుతున్నాము.

(శ్రీ డి. చినమల్లయ్య :—అధ్యక్షా, ఎర్రయ్యరెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానం ఎంతో ఉపయోగకరమైంది. కనుక ప్రతిపక్షం వారు ప్రవేశపెట్టారని కాకుండా దీనిని ప్రభుత్వ పక్షం వారు బలపరచాలని మనవిచేస్తున్నాను. అయ్యవు రెడ్డి గారు కమిటీ చైర్మన్‌గా వుండి ఎంతో నిశితంగా పరిశీలించారు. వారు సమర్పించిన నివేదికను సపోర్టు చేస్తున్న తీర్మానం ఇది ప్రతి డిపార్టుమెంటులో వున్న అనినీతిని తొలంగించటానికి యిది తోడ్పడుతుంది. ఇప్పుడు యిటువంటి బిల్లు లేకపోవటంవల్ల ఎలాంటి చర్య తీసుకునే వీలు లేకపోతున్నది. ఎక్సైజ్‌సిటికి సంబంధించి డి.ఇ. వల్లగొండ విషయం మనం చూశాము. వొన్న మొన్న కరీంనగరం సౌత్ డి.ఇ గురించి చెప్పడం జరిగింది. రెండు లక్షల రూపాయలు ఎవరెవరి దగ్గరనో తిన్నారు. ప్రజాప్రతినిధులమైన మేము బయట చెప్పకపోయినా యిక్కడ అసెంబ్లీ నాలుగు గోడల మధ్యన చెప్పుకుంటే న్యాయం జరిగే పరిస్థితి కలగటానికి ఇది వుపయోగపడుతుంది. వెంటనే చేక్ చేసే అవకాశం కలిగిస్తుంది. అందుకని దీనిని సంపూర్ణంగా అందరు బలపర్చవలసిందిగా కోరుతున్నాను. పి.డబ్ల్యు.డి. యిరిగేషనే కాదు, పోలీసు డిపార్టుమెంటు చాల అధ్వానంగా వుంది. కాపాడవలసిన డిపార్టుమెంటు. ఉదాహరణకు మా హుస్నాబాదు తానాలో ఎస్. ఐ రెండు వైపుల తింటూ కేసులు అన్ని నాశనం చేస్తూవుంటే మేము హోం మినిస్టరుగారికి చెబితే డి.జి.పి. గారిని చర్య తీసుకొమ్మని చెప్పారు. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేస్తే మళ్లీ మంత్రిగారికి ఎవరు శిశమంతు చేశారో ఏమోగాని ఆ ట్రాన్స్‌ఫరును ఆపు చేశారు. దాని ఫలితంగా ఆయన ప్రజా ప్రతినిధులమైన మమ్ములను హారాస్ చేయడానికి పూనుకున్నాడు. దానినుండి రక్షించుకోవడానికి పి.డి.పి.ఎ.డి విశేషాన్ను ద్వారా కరప్షన్‌లో పట్టిస్తే ఆయనను తొలగించడం జరిగింది. దానికి మళ్లీ పైరవీ జరుగుతుంది. ఇంత దుర్మార్గం చేసి డబ్బులు తిని వేసేవారిని రక్షించడానికి ప్రభుత్వం పూనుకుంటే ఇటువంటి తీర్మానం ద్వారా ఆపు చేయడానికి వీలుంటుంది లేకపోతే మనం ఎన్నో మంచి పనులు చేస్తున్నాం, డెవలప్ చేస్తున్నామని చెప్పుకునేది వ్యర్థమైపోతుంది. నూటికి 25 పాళ్ళు దేశానికి దక్కకుండా పోవడానికి ఈ అవినీతి అనే మహమ్మారి పని చేస్తున్నది. దానిని నాశనం చేయడానికి ఇది వుపయోగ పడుతుందని అందుకని హౌస్ తీవ్రంగా దీనిని ఆమోదించాలని కోరుతూ వెళ్లు తీసుకుంటున్నాను.

(శ్రీ బి. రామారావు:—అధ్యక్షా, ఉందుగడందు లేడము పండేహాం వలదు ఎందెందు వెతకి చూచిన అందందు గలడు చక్రి పర్యాపగతుంతు అన్నట్లుగా, అవినీతి అంతట వున్న పంగతి అందరికి తెలిసిన విషయమే. దానిని నిర్మూలించ డానికి తోకాయుక్త, ఉపలోకాయుక్తలిల్లులను పెట్టాము. ప్రత్యేకా రాజకీయ

నాయకులకే పరిమితం గాకుండా అధికారులకు సంబంధించి కూడా బిల్లు తీసుకు రావాలని నేను సూచిస్తున్నాను. ఎందుకంటే మిత్రులు ఆంజనేయులుగారు చెప్పారు, బంజారా హిల్స్‌లోని బిల్డింగు వైపు వారి దృష్టి ఎందుకు పోయిందో గాని అక్కడ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్, ప్లాట్స్ ఎలాట్ చేయకున్నా మునిసిపల్ అధికారులు పర్మిషను ఇవ్వకున్నా బిల్డింగు కట్టిన సంగతి నష్ట దృష్టికి వచ్చిందనేది కూడా మనవి చేస్తున్నాము. ఇది అన్ని డిపార్టుమెంట్స్‌లో వున్నటువంటి విషయం. శోభనాగిశ్వరరావుగారు మాట్లాడుతూ ఆర్ కాటన్ మహోళయుడు ఎప్పుడో చేసినటువంటి సహాయం వల్ల వైశాంగం ఎన్నో పంటలు పండిస్తున్నది. ఈనాడు అక్కడ కూడా చాలా అవినీతి కార్యక్రమాలు వున్నవి. లెఫ్ట్ కెనాల్స్‌లో జరుగుతున్నటువంటి అవినీతి చాలా ఎక్కువగా వుంది. దానిని ఆరికట్టాలి లెఫ్ట్ కెనాల్స్‌కు పైపులు లైనింగు చేస్తున్నారు. ఆ లైనింగ్సు ఏ లైములో వెడుతున్నాయో అర్థం కావటం లేదు. డీవ్ కట్స్ ఎంత డీవ్ వెడుతున్నాయో అర్థంకాని పరిస్థితి వుంది. అలాంటి వాటి మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. మన ప్రభుత్వం రప్షన్‌ను సమూలంగా తీసివేస్తామని చెబుతున్నాము. అలాంటి చర్యలు తీసుకొని ఆవిధంగా చేసినప్పుడు మన ప్రజలలో కొంతమార్పు కావడానికి అవకాశం ఉంది అయ్యవు రెడ్డిగారు పి.ఎ.సి చైర్మనుగా ఉండి మంచి సూచనలు చేసారు. అప్పుడు వారు ప్రతిపక్షములో వుండేవారు, ప్రతిపక్షములో వున్నా అధికార పక్షములో వున్నా, ఏమైనా సరే, మంచి సూచనలు చేసినప్పుడు రాష్ట్రాభివృద్ధి వాటిని అమలుపరచవలసిన బాధ్యత ఎవరిది మీద వుంది అని మనవి చేస్తున్నాను. ఏదైనా ఒకసారి ఒక బిల్లు రూపములో తీసుకు వచ్చి ప్రవేశపెట్టి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆ పద్ధతి ప్రకారం బిల్లును ప్రవేశపెడితే బలపరచవలసిన అవసరం ఎంతైనా వుంది, కాబట్టి దీనితో నేను పూర్తిగా నేను ఏకీభవిస్తున్నాను, దీనిని బిల్లు రూపంలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అవినీతిని అంత మొందించాలి- ఆది దినం దినం పెరగటానికి అవకాశం ఉంది యీ అవినీతిని అంతమొందించడానికి సరయిన మార్గాలను అన్వేషించి చర్యలు తీసుకుంటే తప్ప లాభం లేదు. అట్లా చర్యలు తీసుకున్నపుడే యీ ప్రభుత్వం ప్రగతి పథములో ముందుకు పోవడానికి అవకాశము వుంది. పార్టీ ముందుకు పోవడానికి అవకాశం వుంది, రాష్ట్రం అభివృద్ధి చెందటానికి అవకాశం వుంది. అధికారులలో వున్నటువంటి అరాచకత్వం, అవినీతి పూర్తిగా సమూలంగా సర్వనాశనం చేయడానికి సమగ్రమైన దర్యాప్తులు జరుపడానికి సమగ్రమైన రీతిలో బిల్లురూపంలో తీసుకు రావాలని ప్రభుత్వానికి సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జయరాములు:—అధ్యక్షా, పైరయ్యరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిల్లు రూపంలో తీసుకు రావలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఎక్కడ చూచిన లంచగొండితనం చాల విపరీతంగా వుంది. చేసిన పనులు అదృశ్యమైన వస్తువులుగా వుంటున్నవి. రికార్డ్సులో బిల్లులు కనబడుతున్నవి గాని అక్కడ చేసిన

పనులు కనపడుటలేదు. మహబూబ్‌నగరులో చెరువు మరమ్మత్తు చేశారు, దాని గురించి సావధాన తీర్మానం కూడ యిచ్చాను. లక్షల రూపాయలు తిన్నారు. అక్కడ మరమ్మత్తులు ఏమీ లేవు. వనపర్తి తాలూకాలో గట్టువల్లాపురంలో చెరువుకు ఏమీ మరమ్మత్తులు చేయలేదు. సున్నంతో ఏదో చేశారు, సి.ఇ. రామచందర్ రావుగారికి చెప్పడం జరిగింది, వారు పరీక్షచేశారు, అదృశ్యమైన పనులు తప్ప అసలైన పనులు లేవు. అంచగొండితనాన్ని ప్రజలు ఎంతవరకు సహిస్తారు? అయ్యపురెడ్డిగారు కనిటీ సిఫారసులున్నవి. లోకాయుక్త ఉపలోకాయుక్త బిల్లులను పెట్టారు ఒక్క అధికారులే కాదు అనధికారులు కూడా ఏమీ తక్కువ తినడం లేదు. ఆ ప్రకారమన్నప్పుడు ఎర్రయ్యరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. దీనిని చట్ట రూపములో తీసుకువచ్చి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman :— Now the House stands adjourned to meet again at 8-30 A. M. on Monday, the 23rd March, 1981.

(The House then adjourned till half past eight O' Clock on Monday, the 23rd day of March 1981.)